# జన న్యూస్

జనం న్యూస్ ఒక ప్రభంజనం

DIGITALLY PUBLISHED FROM ANANTAPUR | Regd.No - ESD AA 59114845

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ | పేజీలు : | మేనేజింగ్ డైరెక్టర్ : పి.అఖిలేష్ రెడ్డి







## డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో ఆలస్యం వద్దు

★మంత్రి స్పష్టం



**జనం న్యూస్** : డబుల్ బెడ్‌రూం ఇండ్ల బిల్లుల చెల్లింపుల్లో అక్రమాలకు పాల్పడితే సస్పెండ్‌తో సరిపెట్టనని సర్వీసు నుంచి తొలగించడానికి కూడా వెనకాడబోమని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా పేదవారి సొంత ఇంటి కలను నిజం చేసేలా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు ఏస్థాయిలో కూడా ఉన్నా కూడా మే నెల చివరి నాటికి లబ్ధిదారులను గుర్తించి కేటాయించాలని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులు చివరి దశలో ఉన్న ఇండ్లను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. గురువారం నాడు హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి మెదక్, కరీంనగర్ జిల్లాలకు చెందిన ఇన్‌చార్జి మంత్రులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లతో హౌసింగ్ రెవెన్యూ, ఫారెస్టు అధికారాలతో రెవెన్యూ, హౌసింగ్ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అసంపూర్తిగా ఉన్న ఇండ్లను పూర్తి చేయడానికి ఇంతవరకు ఖర్చు చేసిన మొత్తాన్ని మినహాయించి , తదుపరి అవసరమైన వ్యయాన్ని ఐదు లక్షల లోపు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అందచేస్తామని వెల్లడించారు. అసంపూర్తిగా ఉన్న 2 బిహెచ్ కె లను పూర్తి చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రాని పక్షంలో లబ్దిదారులే నిర్మించుకునేలా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఈ ఇండ్ల నిర్మాణాలకు గ్రీన్ ఛానల్‌లో నిధులు విడుదల చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల కోసం రూ.400 కోట్లు అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లను పూర్తి చేయాలని , విద్యుత్, మంచినీటి, డ్రైనేజి , రోడ్లు వంటి కనీస వసతులు కల్పించాలని చాలా ఇండ్లలో అనర్హులు ఉన్నారని...వారిని తొలగించి అర్హులకు ఇవ్వాలని సమావేశంలో పలువురు ఎమ్మెల్యేలు మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకుని వచ్చారు. దీనిపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ఆదేశాలు ఇచ్చారు. తక్షణమే అనర్హులను తొలగించే చర్యలు చేపట్టాలని...అర్హులకు కేటాయించాలని కలెక్టర్లను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. ఇందులో ఎమ్మెల్యేలను భాగస్వామ్యులను చేయాలని సూచించారు. రూ.400 కోట్లతో 2 బిహెచ్ కె కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు తీసుకుని అక్కడ నివసించని వారి ఇండ్లను రద్దు చేసి, అర్హులైన ఇతరులకు వాటిని మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

# రీసెర్చ్ కేంద్రాలుగా యూనివర్సిటీలు

★భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కోర్సులు అవసరం —— సీఎం



**జనం న్యూస్** : ఏపీలోని విశ్వవిద్యాలయాలు అంతర్జాతీయంగా పోటీ పడాలని దీనికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాప్ 200 యూనివర్సిటీలతో భాగస్వామ్యాలు కుదుర్చుకునేలా చర్యలు చేపట్టాలని సీఎం అన్నారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చేలా వివిధ కోర్సులు రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కోర్సుల ఫోర్ క్యాస్టింగ్ జరగాలని సీఎం సూచనలు చేశారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం విద్యాశాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. పాఠశాల, ఇంటర్, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధిపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు అందిస్తోన్న కోర్సులను రీస్ట్రక్చరింగ్ చేయాలని సీఎం దిశానిర్దేశం చేశారు. రీసెర్చ్, ఇన్నోవేషన్, స్టార్టప్‌లను ప్రోత్సహించేలా విద్యా వ్యవస్థ మార్పులను అందిపుచ్చుకోవాలని స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయాలు పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్రాలుగా మారాలని పేర్కొన్నారు. గేమ్ చేంజర్‌లుగా మారనున్న లాజిస్టిక్స్, గ్రీన్ ఎనర్జీ లాంటి రంగాల్లోనూ కొత్త కోర్సులు రావాలని సూచించారు. డిమాండ్‌కు అనుగుణంగా ఈ కోర్సులు రావాల్సిన అవసరముందన్నారు. క్వాంటం టెక్నాలజీపై రాష్ట్రంలో మొట్ట మొదటగా కోర్సును ప్రారంభించటంపై ఆంధ్రా యూనివర్సిటీని సీఎం చంద్రబాబు నాయుడు అభినందించారు. ***200 వర్సిటీలతో ఒప్పందం చేసుకోవాలి*** ఏపీలోని విశ్వవిద్యాలయాలు అంతర్జాతీయంగా పోటీ పడాలని దీనికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాప్ 200 యూనివర్సిటీలతో భాగస్వామ్యాలు కుదుర్చుకునేలా చర్యలు చేపట్టాలని సీఎం అన్నారు. ప్రతీ యూనివర్సిటీకి ఏదో ఒక పారిశ్రామిక సంస్థ అనుసంధానమై ఉండేలా చూడాలని సూచనలు చేశారు. యూనివర్సిటీల్లో జర్మన్ సహా వివిధ విదేశీ భాషల్లో శిక్షణ కోసం ఓ విభాగం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత, భవిష్యత్ అవసరాలను అందిపుచ్చుకునేలా ప్రాథమిక స్థాయి నుంచి పీజీ వరకూ వివిధ పాఠ్యాంశాలను మార్పు చేయటంతో పాటు కెరీర్ బిల్డింగ్, కేరక్టర్ బిల్డింగ్ జరిగేలా ఉండాలన్నారు. ఆరోగ్యం, టెక్నాలజీతో పాటు బెస్ట్ ప్రాక్టీసెస్‌ను నేర్పించేలా ఈ పాఠ్యాంశాలు ఉండాలని సూచించారు. దీని కోసం ఐఐటీ చెన్నై సహా వివిధ ప్రతిష్టాత్మక సంస్థల నుంచి సిఫార్సులు తీసుకుని విద్యాశాఖలో అమలు చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. యూనివర్సిటీ రికార్డులను కూడా ఆన్‌లైన్ చేయాలని సూచించారు. త్వరలో రాష్ట్రంలో వివిధ ప్రతిష్టాత్మక సంస్థలు లాజిస్టిక్స్, ఏవియేషన్, హార్టికల్చర్ యూనివర్సిటీలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చాయని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ***త్వరలో స్టూడెంట్స్ ఇన్నోవేషన్ కాంక్లేవ్*** విద్యార్థులకు అన్ని పోషకాలూ అందేలా మధ్యాహ్న భోజన మెనూను రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. విద్యార్థుల మానసిక, భౌతిక ఎదుగుదలకు అనుగుణంగా ఆహారం అందేలా చూడాలని స్పష్టం చేశారు. హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కిచెన్ గార్డెన్లను అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. లీప్ యాప్ ద్వారా తల్లితండ్రులు కూడా విద్యార్థుల హాజరు, వారి పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అలాగే ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ ద్వారా అత్యుత్తమ టీచర్లతో వీడియో మాధ్యమంలో పాఠాలు చెప్పిస్తే బోధనలో నాణ్యత పెరుగుతుందని సూచనలు చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లోనూ సాంకేతికతతో కూడిన ఉత్తమ విద్యను అందించాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే పీ4 లాంటి కార్యక్రమాలను అనుసంధానం చేసుకుని మౌలిక సదుపాయలను మెరుగుపర్చేందుకు చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ***స్టూడెంట్స్ ఇన్నోవేషన్ కాంక్లేవ్‌ను నిర్వహించాలి*** విద్యార్థులకు కొత్త ఆలోచనలు వచ్చేలా విద్యార్థులతో ఓ ఏఐ కాన్ఫరెన్సు నిర్వహించాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. దానికి స్టూడెంట్స్ ఇన్నోవేషన్ కాంక్లేవ్ గా పేరు పెట్టాలని సూచించారు. రాష్ట్రంలో ఆటిజం సహా దివ్యాంగ విద్యార్థులకు విద్యాబోధనలో ఎలాంటి ఆటంకాలు లేకుండా శ్రద్ధ తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. క్రీడలతో పాటు మానసికోల్లాసానికి కో-కరిక్యులర్ యాక్టివిటీస్ ను పెంచాలని అన్నారు. ఇంటర్ లో విద్యార్థులకు వివిధ కాంబినేషన్లలో కోర్సులు అందుబాటులో ఉండేలా చూడాలని దీనిపై అధ్యాపకులకు కూడా రీఓరియంటేషన్ నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల్లో టెక్నాలజీ కాంపీటెన్సీ పెరిగేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

## పల్లెల్లో వెలసిన విద్య కుసుమాలు



జనం న్యూస్ కొడిమ్యాల మండల రిపోర్టర్ చింత శ్రీధర్ ఏప్రిల్ 30, జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని హిమ్మత్ రావు పెట్ గ్రామంలో గుండేటి మణిదీప్ పదవ తరగతిలో 600 మార్కులకు గాను 567 మార్కులు సాధించి కొడిమ్యాల మండలంలో రెండవ స్థానంలో నిలిచాడు సలేంద్ర రేవతి ఇంటర్ ప్రథమ సంవత్సరం లో తాటి పెల్లి గురుకుల పాఠశాలలో చదివి 479 మార్కులు సాధించింది ఈ విషయం తెలుసుకున్న కొడిమ్యాల మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు వారిని శాలువాతో సత్కరించారు కృష్ణారావు మాట్లాడుతూ ఇద్దరి కుటుంబం పేద కుటుంబాలు వీరి తండ్రులు ఉపాధి నిమిత్తం దుబాయ్ వెళ్లారని వీరికి ఒక గుంట భూమి కూడా లేదని అయినా కూడా పిల్లలను కష్టపడి విద్యావంతులుగా తీర్చి దిద్దారని కొనియాడారు హిమ్మత్రావుపేట్ గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చి ఇంకా ఎన్నో ఉన్నత విద్య అభ్యసించాలని విద్యార్థులను ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పునుగోటి కృష్ణారావు ఆకునూరి మల్లయ్య పడిగల నరసయ్య వేముల రమేష్ మల్లేశం శెట్ పెల్లి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## రాములపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



జనంన్యూస్ మే 01 ఎలిగేడు మండలం, గురువారం రోజున రాములపల్లి గ్రామంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణా రావు గ్రామ సర్పంచ్ సిద్ధి తిరుపతి యాదవ్ తో కలిసి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిం చారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజ ఎలాంటి తరుగు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అన్నారు రైతులు మద్య దళారులను నమ్మి మోసాలకు గురి కారాదు అని తెలిపారు ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుంది అన్నారు. ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ సిద్ధి తిరుపతి యాదవ్ ,మండల పార్టీ అధ్యక్షులు సామ రాజేశ్వర రెడ్డి ,రాష్ట్ర యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు సంతోష్ రావు ,సుల్తానా పూర్ మాజీ గ్రామ సర్పంచ్ వేంకటేశ్వర రావు ,ఎలిగేడు గ్రామ మాజీ ఉప సర్పంచ్ వేంకటేశ్వర రావు ,ఉప సర్పంచ్ విద్యాలత విజయ్ ,వార్డు సభ్యులు తిరుపతి ,సందీప్ ,శృతి సంపత్ ,సింధూ పర్షరామ్ ,రైతులు పొట్టల రమేష్ ,సంజీవ రెడ్డి ,జంగయ్య,సీతారామ్ రెడ్డి ,బండి కొమురయ్య ,సురేష్ ,శ్రీకాంత్ రెడ్డి ,సీ ఈ వో విక్రమ్ ,వ్యవసాయ అధికారి ఉమాపతి రెడ్డి ,ఏ ఈ వో సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో వజ్రకరూరు మండల టాపర్గా వి.పల్లవి



జనం న్యూస్ మే 1(రిపోర్టర్ రాజు) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్ష ఫలితాలు గురువారం విడుదలయ్యాయి,ఈ సందర్భంగా మండల విద్యాధికారులు ఎర్రిస్వామి, తిమ్మప్ప తెలిపిన వివరాల మేరకు అనంతపురం జిల్లా వజ్రకరూరు మండల టాపరుగా వజ్రకరూరు మండలం కొనకొండ్ల జడ్పీ స్కూల్ విద్యార్థిని వి.పల్లవి పదవ తరగతి ఫలితాల్లో 600 మార్కులకు గాను 569 మార్కులు సాధించి మండల ప్రథమ టాపర్గా నిలిచింది,వజ్రకరూరు మండలం ద్వితీయ టాపర్గా కొనకొండ్ల జడ్పీ స్కూల్ విద్యార్థిని మైనాహజ్ 600 మార్కులు గాను 566 సాధించారు,మండలం తృతీయ టాపర్గా వజ్రకరూరు ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి నందకిషోర్ 600 మార్కులు గాను 560 మార్కులు సాధించారని తెలియజేశారు,ఈ సందర్భంగా ఎంఈఓలు మాట్లాడుతూ వజ్రకరూరు మండలం మొత్తం 551 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా 338 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు,మండలం మొత్తం 61% ఉత్తీర్ణతలో నిలిచిందని తెలియజేశారు.

## అరటి పంటనష్టాన్ని పరిశీలించిన మండల టి.డి.పి అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయుడు,హెచ్. ఓ వెంకట భాస్కర్



జనం న్యూస్ ఏప్రిల్ 30 పుల్లంపేట, పుల్లంపేట మండలంలోని పుత్తనవారిపల్లి, దలవాయిపల్లి,
పీ.వీ.జీపల్లి, అనంతయ్యగారిపల్లి గ్రామ పంచాయతీలలో,మరియు ఉడుమువారి పల్లి గ్రామంలో బుధవారంకురిసినఅకాలవర్షాలు మరియు భారీ గాలులకారణంగా ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం సంభవించింది. ఈ పరిస్థితిని గమనించిన మండల తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు,మండల ఉద్యాన శాఖ అధికారి వెంకట భాస్కర్ మరియు సంబంధిత ఆర్.ఎస్.కే సిబ్బంది ప్రభావిత వ్యవసాయ పొలాలను సందర్శించి నష్టాల అంచనా ప్రక్రియను ప్రారంభించారు. ప్రాథమిక పరిశీలన నివేదిక ప్రకారం సుమారు 310 ఎకరాలలో అరటి పంట,12 ఎకరాల లోతమలపాకు తోటలు దెబ్బతిన్నట్లు గుర్తించారు. మొత్తం 162 మంది రైతులు ఈ నష్టానికి గురైనట్లు సమాచారం. టీడీపీ ఇన్చార్జి చంద్రశేఖర్ నాయుడు కూడా కొన్ని ప్రభావిత రైతుల పొలాలను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ప్రభుత్వం నుండి తక్షణ సహాయం అందేలా పంట నష్టం గురించి సంబంధితఅధికారులకు నివేదిక సమర్పించబడుతుంది అని తెలియజేశారు.హార్టికల్చర్ ఆఫీసర్ వెంకటభాస్కర్ మాట్లాడుతూ రెండు రోజుల్లో పంట నష్ట నివేదిక పూర్తి చేయాలని,పంటనష్టాన్ని జియో ట్యాగ్ ద్వారా అంచనాలను సక్రమంగా చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ లత,తేజశ్రీ,సంపూర్ణ, విష్ణు, ప్రవీణ్, మహేష్ మరియు రైతులు తురక ప్రకాష్ రెడ్డి, చిమ్మని నరేష్,పెండ్లిమర్రి శ్రీనివాసులు,రెడ్డిపాకమల్లికార్జున శివ పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు



జనం న్యూస్, ఏప్రిల్ 30 తూర్పుగోదావరి జిల్లా, నిడదవోలు నందిన సుబ్బారావు లీలావతి శాఖా గ్రంథాలయం లో వేసవి విజ్ఞాన శిబిరాల్లో విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ గా పత్రికా రచయిత వేదుల జనార్దన్ పుస్తక పఠనం వలన కలిగే లాభాలు , సూక్తులు వివరించారు తదుపరి రిసోర్స్ పర్సన్ ఏలూరు ఆనంద్ కుమార్ ఐఐటీ బొంబాయి ఎన్విరాన్మెంట్ ఇంజనీరింగ్ వారు పాల్గొని విద్యార్థులు కు సైన్స్ గురించి ,సైంటిస్టులు వారు కనుగొన్న విషయాలు గురించి విపులంగా బోధించారు విద్యార్థిని p లిఖిత కిడ్నీ ఎక్సలేటరీ సిస్టం ప్రాజెక్ట్ వర్క్ చేసి విద్యార్థులకు వివరించారు చిన్నారి లిఖిత ను ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి మెడల్ తో సన్మానిం చారు కార్యక్రమం అనంతరం విద్యార్థులకు స్నాక్స్ అందించబడినది.

## రెండు బైకులు ఢీ ఒకరు మృతి




జనం న్యూస్ మే 01 ముద్దనూరు : ముద్దనూరు మండలం కాండ్లోపల్లె,వేల్పుచర్ల మధ్యలో ఎదురు ఎదురుగా రెండు బైకులు ఢీ కొన్నాయి ముద్దనూరు పట్టణానికి చెందిన షేక్ దాదాకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే అంబులెన్స్ కు సమాచారం ఇవ్వగా సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతు షేక్ దాదా మరణించాడు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే. బిక్షమయ్య గౌడ్



జనం న్యూస్ 1 ఆలేరు యాదాద్రి జిల్లా మండల రిపోర్టర్ ఎండి జహంగీర్. ఆలేరు పట్టణంలోని దొంతరి సోమిరెడ్డి గార్డెన్ లో గురువారం రోజున ఏదుల పద్మ రాజు కూతురు శివాని వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పాల్గొన్నవారు పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ కౌన్సిలర్ యాట శివ. సరాబు సంతోష్. యూత్ అధ్యక్షుడు పూల శ్రావణ్ బిక్షమయ్యగౌడ్ యువసేనఅధ్యక్షుడు ఎండి గోరమియా ఎండి ఫయాజ్ మొగిలిపాక కృష్ణ కమిటీ కార్యకృష్ణ చింతల నాగరాజు. టింకు కార్యకర్తలు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## దాతలు ముందుకు వస్తే నిత్య అన్నదానం కొనసాగింపు సులభం



జనం న్యూస్ ఏప్రిల్ 30 కోటబొమ్మాళి మండలం :స్థానిక శ్రీ కొత్తమ్మ తల్లి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమం విజయవంతంగా కొనసాగేందుకు దాతలు మరింత ముందుకు రావాలని ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కోరాడ గోవిందరావు కోరారు. గురువారం దేవాలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో సుమారు 300 మంది భక్తులకు భోజనాలు అందించారు.ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన ఈ దేవాలయానికి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ప్రతి గురువారం నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు.ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ, రోజురోజుకీ అమ్మవారి దర్శనార్థం భక్తుల రద్దీ పెరుగుతోందని, భక్తులు తమ మొక్కులు చెల్లించుకుంటు న్నారని తెలిపారు. దేవాలయం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో సేవలను మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి రాధాకృష్ణ, కమిటీ సభ్యులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.


Regd.No - ESD AA 59114845

# వ్యవసాయ మోటార్ల చోరీ దొరికిన దొంగలు.



జనం న్యూస్ ప్రతినిధి శ్రీరమణ ఏప్రియల్ 30 తేది 2026 పీ.ఏ.పల్లి మండలం నల్గొండ జిల్లా న్యూస్. గుడిపల్లి మండలం లోని పోలీసు స్టేషన్ లో దేవరకొండ డి ఎస్ పీ శ్రీనివాసరావు దొంగల వివరాలు వెల్లడించారు. ఎస్ ఎల్ బి సి కెనాల్ లో రైతులు మోటార్లు బిగించి వ్యవసాయ చేసుకుంటున్నారు.గుడిపల్లి మండలం లోని అంజనాపురం గ్రామానికి చెందిన చంద్రవంక చంద్రయ్యా, సురబోయిన గిరి, భైరవ కొండలు ముగ్గురు ముఠాగా కలిసి మోటార్లు దొంగిలించారు ఎలా వచ్చిన డబ్బును జల్సాలకి ఖర్చు చేస్తూ ఉన్నారు. ఇటీవల ఘనపురం గ్రామానికి చెందిన వెంకటరెడ్డి తన మోటారు కనిపించడం లేదు అని పోలీసు అధికారులు కి చెప్పాడు. ఈ ముగ్గురు మోటార్లు దొంగిలించి ఒక షాపు లో విక్రయానికి పెట్టారు.అది చూసిన షాప్ యజమాని రైతులకి తను అల్లిన మోటార్ అని తెలియపరిచాడు,వారి వచ్చి పోలీస్ పిర్యాదు చేయగా పోలీస్ సిబ్బంది వారిని పట్టుకొని స్టేషన్ కి తరలించి మోటార్లు కూడా సేకరించారు. సుమారు పద్నాలుగు మోటార్లు దొంగిలించారు. కేసు నమోదు చేశారు. మోటార్లు దొంగిలించమని ముఠా సభ్యులు చెప్పారు. వీటి విలువ ఐదు లక్షలు ఉంటుందని చెప్పారు. ఈ ముఠా సభ్యులని పట్టుకున్న పోలీస్ సిబ్బంది కరుణాకర్, ఏడుకొండలు, శేఖర్ ను డి ఎస్ పీ అభినందించారు.

# డి హెచ్ ఎస్ ఆర్ ౬౦ వేల లీటర్ల ట్యాంక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



జనం న్యూస్ ఏప్రిల్ 30 మణుగూరు రూరల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని అరుంధతి నగర్‌లో నిర్మించిన డి హెచ్ ఎస్ ఆర్ 60 వేల లీటర్ల సామర్థ్యం గల మిషన్ భగీరథ నూతన వాటర్ ట్యాంక్‌ను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఘనంగా ప్రారంభించారు.గ్రామ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ పథకం ద్వారా ఈ వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తయ్యింది. ఈ ట్యాంక్ ద్వారా సుమారు 130 కుటుంబాలకు స్వచ్ఛమైన మంచినీటి సదుపాయం కలిగే అవకాశం ఉందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి ఇంటికీ శుద్ధమైన తాగునీరు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

# జనం న్యూస్ కీ స్పందన మున్సిపల్ అధికారులు



జనం న్యూస్ 30 ఏప్రిల్ గురువారం కామారెడ్డి లోని దేవుని పల్లి 9వార్డ్ లో కల్కి నగర్ గంగమ్మ టెంపుల్ రోడ్డు గల్లీలో గడ్డి మోర్లు డ్యామేజ్ వున్నాయి అనగానే వెంటనే అధికారులు స్పందించి మున్సిపల్ జవాన్ కార్తీక్ సమస్య ఈరోజు గురువారం ఉదయం మున్సిపల్ కార్మికులు తోటి సమస్య క్లియర్ చేయడం జరిగింది మున్సిపల్ అధికారుల కూ ధన్యవాదములు రిపోర్టార్ భైరయ్య కామారెడ్డి టౌన్ మున్సిపల్ కార్మికురాలు శాంత పాల్గొన్నారు.

# పదిలో సత్తా చాటిన విద్యార్థులు




జనం న్యూస్ ఏప్రిల్ 30 కోటబొమ్మాళి మండలం :గురువారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు 98 శాతం ఉత్తీర్ణత సాధించి ఉత్తమ ఫలితాలు సాధించారు.స్థానిక శ్రీ నలంద పాఠశాలకు చెందిన మంచాల గ్రహీత 593/600 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానం, జిల్లాలో ద్వితీయ స్థానం దక్కించుకుంది. ఆమెకు పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.అలాగే స్థానిక మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే పాఠశాలకు చెందిన డి. హేమంత్ 587/600 మార్కులతో ద్వితీయ స్థానం సాధించాడు. మండలం కురుడు ప్రభుత్వ పాఠశాలకు చెందిన జోగు గౌతమి 586/600 మార్కులు, స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాలకు చెందిన సింహాద్రి పావని 586/600 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. కస్తూర్బా గాంధీ పాఠశాలకు చెందిన నక్క లావణ్య 585/600 మార్కులు సాధించి తృతీయ స్థానం పొందింది.ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మండల విద్యాశాఖాధికారి డబ్బీరు గోవిందరావు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.




# మే 1.. అంటే 'మేడే'_ _ _.



జనం న్యూస్ ఏప్రిల్ 30 వికారాబాద్ బ్యూరో మే 1.. అంటే 'మేడే'. దీన్ని అంతర్జాతీయ కార్మిక దినోత్సవం అని కూడా పిలుస్తారు. అమెరికాలో మాత్రం ప్రస్తుతం దీన్ని 'లాయల్టీ డే'గా వ్యవహరిస్తున్నారు. చాలా దేశాల్లో మే డేని సెలవు దినంగా పాటిస్తారు. ఈ కార్మిక దినోత్సవ ఆవిర్భావాన్ని ఏ ఒక్క దేశానికో, సంఘటనకో ముడి పెట్టలేం. కానీ 1886లో షికాగోలోని హే మార్కెట్‌లో జరిగిన కార్మికుల ప్రదర్శనే ఈ మేడే పుట్టుకకు పునాది వేసిందని చెబుతారు.మే 1.. అంటే 'మేడే'. దీన్ని అంతర్జాతీయ కార్మిక దినోత్సవం అని కూడా పిలుస్తారు. అమెరికాలో మాత్రం ప్రస్తుతం దీన్ని 'లాయల్టీ డే'గా వ్యవహరిస్తున్నారు. కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం గురించి నినదిస్తూ 1886, మే1న చాలామంది కార్మికులు పోరాటం చేపట్టారు. దానికి మద్దతుగా నాలుగు రోజుల తరవాత షికాగోలోని హే మార్కెట్‌లో చాలామంది ప్రదర్శన నిర్వహించారు. కానీ ఆ ప్రదర్శన ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో కొందరు కార్మికులు చనిపోయారు. ఆ సంఘటన అనంతరం 1889 నుంచి 1890 వరకు అనేక దేశాల్లో కార్మికుల ఉద్యమాలూ, నిరసన ప్రదర్శనలూ చోటు చేసుకున్నాయి. కొన్ని పురాణగాథలు కొన్ని రోజులను పండుగలుగా మార్చాయి. కొన్ని జాతీయ సంఘటనలు ఆ సమాజానికి పర్వదినాలు అవుతాయి. కొందరు మహనీయులు తమ రక్తాన్ని చిందించి కొన్ని రోజులను చారిత్రాత్మక రోజులుగా మారుస్తారు. మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినం. చికాగోలో వున్న కొంతమంది రక్తతర్పణం చేసి కేవలం తమ దేశంలో వుండే కార్మికవర్గానికే కాకుండా ప్రపంచానికంతటికీ కొత్త వెలుగును అందించారు. ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయంలో మేమూ మనుషులమే, మా శక్తికి కూడా పరిమితులుంటాయి. ఈ చాకిరీ మేం చేయలేమని పని ముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడటం, చివరకు ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనం. 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి (రెస్టు), ఇంకా ఎనిమిది గంటలు రిక్రీయేషన్ అన్నవి ఈ పోరాటం ద్వారా సాధించుకున్నారు. ఇది పారిశ్రామిక యుగం ఏర్పడిన తర్వాత కలిగిన మార్పు. యాంత్రికయుగం రాకముందు మనిషి గంటలకొద్దీ పనిచేసేవాడు. అదొక బానిస బతుకు. మనిషి తన విజ్ఞాన పరిశోధనల మూలంగా యంత్రాలను సృష్టించుకున్నాడు. యాంత్రిక యుగంలో క్యాపిట లిజం ఏవిధంగా పెరిగిందో అదే స్థాయిలో సామాజిక స్పృహ, చైతన్యం కూడా పెరిగాయి. అందువల్లనే పనిగంటల పోరాటం వచ్చింది. కానీ భారతదేశంలో చికాగో కంటే ముందే, కలకత్తాలో కార్మికులు నిర్ణీత పనిగంటల కోసం హౌరా రైల్వేస్టేషన్‌లో 1862లో సమ్మెచేశారు. అప్పటివరకు ఆ రైల్వే కార్మికులు 10 గంటలు పనిచేసేవారు. అప్పుడే బెంగాల్ పత్రికల్లో పాలకవర్గానికి చెందిన అధికారులు ఎన్ని గంటలు పనిచేస్తారో మేము కూడా అన్ని గంటలే పనిచేస్తామని డిమాండ్ చేశారు. కాగా, అది విస్తృత స్థాయిలో ప్రజా పోరుగా మారలేదు. కాబట్టి ఆ సంఘటన ఉద్యమ స్వరూపాన్ని అందుకోలేదు. 1923లో మొదటిసారి భారతదేశంలో 'మే డే'ను పాటించడం జరిగింది. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడటం మూలంగా అప్పటినుంచే కార్మికవర్గంలో చైతన్యం పెరగడం మొదలైంది. అప్పటినుండి 'మే డే'ను పాటించడం జరుగుతుంది. కానీ అసంఘటిత కార్మికవర్గం అన్ని రంగాల్లో వచ్చింది. 1985 తర్వాత చోటుచేసుకున్న ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ పరిణామాల వల్ల అసంఘటిత కార్మికవర్గాల కార్మిక చట్టాలు అమలుకు నోచుకోవడంలేదు. ముఖ్యంగా, ఐ.టి.రంగంలో ఎంతోమంది ఆడపిల్లలు, యువకులు పనిచేస్తున్నారు. ఈనాడు మార్కెట్ శక్తులు ఎక్కడ శ్రమను దోచుకునే అవకాశం వుంటే అక్కడ కంపెనీలు పెడుతున్నారు. అమెరికాలో వున్న కంపెనీలు అక్కడ ప్రజాచైతన్యం ఉన్నది కాబట్టి కార్మిక చట్టాలు అమలుకానటువంటి ఇండియాలో కంపెనీలు పెడుతూ వాళ్ళచే 10,12 గంటలు పనిచేయిస్తున్నారు. మాదాపూర్‌లోని హైటెక్ సిటీలో విద్యావంతులైన యువత ఈనాడు శ్రమ దోపిడీకి బలవుతున్నది. రాత్రుళ్లు ఆడపిల్లలను భద్రతలేకుండా ఇళ్ళకు పంపించడం మూలంగా నేరాల సంఖ్య కూడా పెరుగుతున్నది. పెట్టుబడిదారీ వ్యవస్థ వున్నంతవరకు శ్రమదోపిడీ, ఎక్కువ పనిచేయించుకోవడం సర్వసాధారణం. కార్మిక చట్టాలను ఐ.టి. రంగంలో కూడా అమలుకై పోరాటం ఈనాడు అత్యంత అవసరం. కార్మిక చట్టాలు అమలు చేయబోమని పాలకవర్గాలు బహుళజాతి కంపెనీలకు హామీలిస్తూ దేశంలోకి స్వాగతిస్తున్నాయి. అసంఘటితరంగంలో అయితే సరేసరి. ఇటీవల ప్రభుత్వం కాంట్రాక్టు, పార్ట్‌టైం ఉద్యోగుల పేరుతో ప్రవేశపెట్టిన ఔట్ – సోర్సింగ్ లోను కార్మిక చట్టాల నియమాలు అమలులో లేవు. ఉదాహరణకు : ఇంటర్మీడియట్ వ్యవస్థలో రెగ్యులర్ ఉద్యోగుల కన్నా కాంట్రాక్టు ఉద్యోగులే అధికమైనారు. అంతేకాకుండా ప్రభుత్వరంగంలో పనిచేసే ఉద్యోగుల సంఖ్య కూడా క్రమంగా తగ్గిపోయింది. అందుకు నిదర్శనమే పై ఉదాహరణ.నిరుద్యోగాన్ని, బలహీనతలను ఆసరా చేసుకొని వాళ్ళచే 10,12 గంటలు పనిచేయిస్తున్నారు. ఇది విద్యా, వైద్య రంగాల్లో ప్రయివేటీకరణ పెరిగిన కొద్దీ సర్వీసు భద్రత తక్కువవుతుంది కాబట్టి శ్రమదోపిడీ కూడా పెరుగుతుంది. వెనుకటికి స్కూళ్ళు 10 నుండి 14గంటల వరకు పనిచేసేవి. పిల్లవాణ్ణి ఆరు గంటల కంటే ఎక్కువ చదివించకూడదని విద్యా వేత్తలు, పరిశోధకులు చెబుతున్నా, సెమీ రెసిడెన్షియల్, రెసిడెన్షియల్ పేర పాఠశాలలు సర్వ సాధారణమై పోయాయి. ఆ టీచర్స్ నోరు మెదపకుండా 12 గంటలు పనిచేయాల్సిన పరిస్థితి వచ్చింది. ప్రపంచీకరణ వలన వంద సంవత్సరాల క్రితం సాధించిన కనీస డిమాండ్లు కూడా ఈనాడు అమలుకు నోచుకోవడం లేదు.1886లో ఆరంభమైన ఈ ఉద్యమం వందేళ్ళ పండగ జరుపుకుంది. ప్రపంచంలో ఎనిమిది గంటల పనికోసం చేసిన పోరాటం పెట్టుబడిదారీ వర్గం పతనానికి ఆరంభమవుతుందనుకున్నాం. కానీ మళ్ళీ మార్కెట్ శక్తులు పాత పరిస్థితులకు ప్రాణప్రతిష్ఠ చేస్తున్నాయి. ఆనాటి కార్మికవర్గ చైతన్యం మరోసారి వెల్లివిరుస్తుందని, ఈ మే డే నాడు కొత్త స్ఫూర్తిని రగిలిస్తుందని ఆశిద్దాం. ప్రపంచీకరణ, సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారులు, బహుళజాతి కంపెనీలు, మొదలైన పీడక వర్గాలు శ్రామిక దోపిడీకి, కార్మిక చట్టాల ఉల్లంఘనకు సంఘటితమవుతున్న ఈ తరుణంలోనే ప్రపంచ కార్మికవర్గం ఆ శక్తులను ప్రతిఘటించేందుకు ద్విగుణీకృత ఉత్సాహంతో పోరాడాలి. ప్రపంచ శాంతిని అసలు ఈ భూగోళాన్నే కాపాడుకోవాల్సిన అవసరం కూడా ఉంది. అందుకు కార్మిక శ్రేణులు ఏకం కావాల్సిన చారిత్రక సందర్భం కూడా ఇదే.





# పదవ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిది బాలికలే



జనం న్యూస్ మే 1 ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో బాలికలే పై చేయి సాధించారు. పబ్లిక్ పరీక్షల్లో బాల బాలికలు 143 మంది పరీక్ష రాయగా గురువారం ప్రకటించిన ఫలితాలలో 118 మంది (83 శాతం) ఉత్తీర్ణ సాధించారు .వీరిలో బాలికలే ముందంజలో అధిక మార్కులు సాధించారు. శివకాశిపురం ఆశ్రమ బాలికల పాఠశాలకు చెందిన తెల్లం హర్షిత 560 మార్కులతో మండల ప్రథమ స్థానం సాధించిందని, భూదేవిపేట కస్తూరిబా గాంధీ విద్యాలయానికి చెందిన పేరుమళ్ళ వైష్ణవి 546 మార్కులతో ద్వితీయ స్థానం సాధించారని మండల విద్యాశాఖ అధికారి కే శ్రీనివాసరావు, హెచ్ఎం వి వి సత్యనారాయణ తెలిపారు.



# అత్యున్నత ఫలితాలతో బోధన్ ఇందూర్'' హైస్కూల్,

★విద్యార్థిని సన్మానించి అభినందించి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి...






జనం న్యూస్ బోధన్ నియోజకవర్గం ఏప్రిల్ 30, 10వ తరగతి ఫలితాలలో బోధన్ పట్టణంలోని ఇందూర్ హైస్కూల్ విద్యార్థులు జయకేతనం ఎగురవేశారు. అత్యుత్తమ మార్కులు సాధించి, తమ సత్తాను చాటి చెప్పారు. టాప్ స్కోరర్లు రాంచరణ్ 583 మార్కులతో ప్రథమ స్థానం.వి హర్షవర్ధన్: 573 ,బి . గణేష్ కుమార్: 571 ,బీ శ్రీరామ్: 569 ,దీపిక: 568 సాక్షి: 567 ,యం . వైష్ణవి: 566 కే . సహస్ర, డి . నిఖిల్: 564 550 కంటే ఎక్కువ మార్కులు: 21 మంది540 కంటే ఎక్కువ మార్కులు: 37 మంది500 కంటే ఎక్కువ మార్కులు: 113 మందిసబ్జెక్టుల వారీగా A1 గ్రేడ్ (10/10) సాధించిన వారు:తెలుగు: 68 మందిహిందీ: 49 మందిఇంగ్లీషు: 50మందిగణితం: 55 మందిసైన్స్: 40 మంది సాంఘిక శాస్త్రం: 71 మందిఅదేవిధంగా 95 మార్కులకు పైగా తెలుగులో 37 మంది, హిందీలో 19 మంది, ఇంగ్లీషులో 13 మంది, గణితంలో 24 మంది, సోషల్ లో 30 మంది సాధించారు. తమ విద్యార్థుల కృషి, పట్టుదల ఈ విజయానికి కారణమని సంస్థ కరస్పాండెంట్ కొడాలి కిశోర్ పేర్కొన్నారు. అనంతరం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి విద్యార్థులను అభినందించారు .తమ ఉపాధ్యాయ బృందం అపారమైన అనుభవంతో, అత్యంత తీరిక లేని విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంతో అత్యుత్తమమైన మార్కులను సాధించడం సాధ్యమైందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విజయం సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయ బృందాన్ని, తల్లిదండ్రులను అభినందించారు.

# ఈసారి కూడా పది ఫలితాల్లో ప్రథమ స్థానం సాధించిన మన్యం జిల్లా

★డీఈవో బ్రహ్మాజీ



జనం న్యూస్, మన్యం జిల్లా, సాలూరు, మే 1. రాష్ట్రంలో గత మూడు సంవత్సరముల నుండి పదవ తరగతి ఫలితాల్లో ప్రథమ స్థానం సాధిస్తున్న మన్యం జిల్లా విద్యార్థులు ఈ సంవత్సరం కూడా పది ఫలితాల్లో తమ సత్తాను చూపి నాల్గవసారి కూడా మన్యం జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపారు. ఈ జిల్లా నుండి 10,506 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయగా అందులో10092 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు. కేవలం 414 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించలేకపోయారు. జిల్లాలో బాలురు95.58% బాలికలు 96.54% తో మొత్తంగా 96.7%తో రాష్ట్రంలోనే ప్రథమ స్థానం సాధించారు. ఇందుకు కారణమైన గౌరవ జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర్ రెడ్డి నిరంతర విద్యపై పర్యవేక్షణ మరియు సూచనలు ఫలితంగా మన్యం జిల్లా పది ఫలితాల్లో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందని డీఈవో తెలియజేశారు. ఎంతటి ఘన విజయానికి కారకులైన ఎంఈఓ లకు, హెడ్మాస్టర్లకు, బోధనా సిబ్బందికి డీఈవో ధన్యవాదాలు తెలియజేస్తూ పిల్లలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అంతేకాకుండా పదో తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూలు కూడా విడుదలైందని మే 25 నుంచి జూన్ 2 వరకు సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయని మే 25న ఫస్ట్ లాంగ్వేజ్ తెలుగు, 26న సెకండ్ లాంగ్వేజ్ హిందీ, 28న ఇంగ్లీష్, 29న మ్యాథ్స్, 30న ఫిజిక్స్, జూన్ 1న బయాలజీ, జూన్ 2న సోషల్ ఎగ్జామ్స్ జరుగు తాయని, ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12 గంటల 45 నిమిషాల వరకు పరీక్షలు జరుగుతాయని, ఫిజిక్స్ బయాలజీ ఎగ్జామ్స్ మాత్రం ఉదయం 9:30 నుండి 11:30 వరకు జరుగుతాయని మన్యం జిల్లా డీఈవో బ్రహ్మాజీ తెలియజేశారు.

# పది ఫలితాల్లో మండల టాపర్ షేక్.అత్తర్ రవాఫ్



జనం న్యూస్ ఏప్రిల్ 30, సుండుపల్లి మండలం, వైస్సార్ కడప జిల్లా : (రిపోర్టార్ :జి. ప్రవీణ్ కుమార్ ): మండల పరిధిలోని లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు 30వ తేదీ వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండల టాపర్ గా షేక్.అత్తార్ రవాఫ్ 600/585 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచారాని కరస్పాండెంట్ నాగేశ్వరరావు తెలియజేశారు. అలాగే ఎస్.నవ్యశ్రీ 548, ఆర్ .కావ్య శ్రీ 546 మార్కుల తో విజయం సాధించాలని వీరిని డైరెక్టర్ వెంకట వ్యాదవ్యాస్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందిం చారని తెలియజేసారు. అలాగే గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల నందు 27 మంది పరీక్షలు రాయగా 23 మంది ఉత్తీర్ణత ప్రథమశ్రేణి 21 మంది ద్వితీయ శ్రేణి 2 పాసైనట్లు మొత్తానికి 85% వచ్చినట్లు ప్రిన్సిపాల్ వెంకటేశ్వర నాయుడు తెలిపారు.ఏం ఇ ఒ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ మొత్తం 473 మంది పరీక్షలు రాయగా 422 మంది ఉత్తీర్ణత సాధించారని మండలంలో 89% వచ్చిందని వై వై ఆర్ రాయవరం, గుంతరాచపల్లి జిల్లా పరిషద్ పాఠశాల,వశిష్ట, మాధురి, విజేత పాఠశాల లు 100% విజయం సాధించాయని ఆయన తెలియజేసారు.

# అఖిలభారత జాతీయ మహాసభలను జయప్రదం చేయండి.



జనం న్యూస్ మే 1 ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కమిటీ ఆధ్వర్యంలో రెడ్డిగూడెం గ్రామంలో ఆశి లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు సిరికొండ రామారావు మాట్లాడుతూ ప్రాజెక్టు తెగిపోయి రెండు సంవత్సరాలు గడుస్తున్న ప్రభుత్వాలు పూర్తి చేస్తామని చెబుతున్నారు తప్ప ప్రాజెక్టును నిర్మించడం లేదని దీనివల్ల సుమారుగా 16 ఎకరాల భూమి పంటలు పండక రైతాంగం త్రీవ నష్టా పోతున్నారని వారన్నారు. అలాగే మీ 11 12 13 తేదీల్లో ఇల్లందులో జరిగే అఖిలభారత ఐక్య రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభకు అనేక రాష్ట్రాల నుండి ప్రతినిధులు పాల్గొంటారని రైతాంగం గిట్టుబాటు ధరలు వ్యవసాయ రంగం ఎదుర్కొనే సమస్యలు పై పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు రైతు సంఘం జాతీయ కార్యదర్శికి చిల రంగారెడ్డి గుమ్మడి నరసయ్య తదితరులు పాల్గొంటారని ఈ సభకు అందరూ హాజరు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో రెడ్డిగూడెం గ్రామస్తులు ఆసి నారాయణ మీడియం మల్లేష్ ఓకే కన్నయ్య చోడే యేసు తుర్రం చంద్రమ్మ రాజులు ఊకే బుల్లెమ్మ ఓకే సీతమ్మ అగరం అప్పారావు కట్ట వెంకయ్య కట్టం దేవి కట్టర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన — గ్రామ సర్పంచ్



జనంన్యూస్ మే 01 ఎలిగేడు మండలం గురువారము రోజున ర్యాకల్ దేవ్ పల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యములో గ్రామ సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్ గ్రామంలో వరి ధాన్య కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రైతుల బాగుకోసం కృషి చేస్తుంది అన్నారు రైతులు ఆరుగాలం కష్ట పడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏలాంటి కటింగ్ లు లేకుండా కొనుగోలు చేస్తుంది అని తెలిపారు 17 శాతం వరకు మ్యాచర్ వచ్చిన ధాన్యాన్ని తూకం వేసి వెంటనే మిల్లులకు తరలించాలి అన్నారు. ఈ కార్యక్రమములో కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు సామ రాజేశ్వర రెడ్డి ,కాంగ్రేస్ రాష్ట్ర యూత్ నాయకులు సంతోష్ రావు ,ఉప సర్పంచ్ బొడిగె శివకృష్ణ గౌడ్ ,మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్ లు ,మాజీ ఉప సర్పంచ్ లు రైతులు తదితరులు ఉన్నారు


# పదవ తరగతి పరీక్ష ఫలితాలలో సత్తా చాటిన గుత్తిని దీవి సాయి రామ్ విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు . . .



జనం న్యూస్ ఏప్రిల్ 30 ముమ్మిడారం ప్రతినిధి గ్రంధి నానాజీ 10 వ తరగతి పరీక్ష ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ పోలవరం మండలం గుత్తిని దీవి సాయిరాం విద్యాని కేతన్ హై స్కూల్ మార్చి 2026 పరీక్షా ఫలితాలలో గుత్తెనదీవి సాయిరామ్ విద్యానికేతన్ హై స్కూల్ నుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాలలో 100% ఉత్తీర్ణ తో స్కూల్ ఫస్ట్ సలాది మనస్విని 575/600, స్కూల్ సెకండ్ పళ్ళ శ్యామ 574/600, స్కూల్ థర్డ్ అనిశెట్టి మనుసంజన 567/600 మార్కులు సాధించారు. విద్యార్థుల ను కరస్పాండెంట్ సలాది శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ మాగాపు సీతారత్నం, నాటి ధనరాజు, బొమ్మిడి నాగేంద్ర వర్మ , గెల్లా భూలక్ష్మి దేవి, ఏ. ప్రత్యూష , శ్రీ పూర్ణ , విజయ దుర్గ మరియు తదితరులు అభినందించారు.


Regd.No - ESD AA 59114845

# అమలాపురం భాష్యం విద్యార్థుల మార్కుల ప్రభంజనం




జనం న్యూస్, మే 1 ముమ్మిడివరం ప్రతినిధి గ్రంధి నానాజీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలా పురం భాష్యం 10వ తరగతి విద్యార్థులు ఉత్తమ మార్కులతో ,వంద శాతం ఉత్తీర్ణతతో తమ సత్తా చాటారు. ఎ.లక్ష్మి శ్రీహిత 591/600, పి. భవజ్ఞ 587/600 ,యం. రిజాయిస్ బాబు 587/600, పి జ్ఞాన ప్రసూన 586/600, పి గాయత్రి 584/600 , కె. ఏకవల్లి 583/600, జె.సూజన్ 582/600 మార్కులు సాధించారు. 8 మంది 580 పైగా, 14 మంది 570 పైగా, 22 మంది 560 పైగా, 61 మంది 500 మార్కులు పైగా సాధించారు. స్కూల్ యావరేజ్ మార్క్ 525 కాగా తెలుగు లో 100/100 మార్కులు ముగ్గురికి, హిందీలో 100/100 మార్కులు ఇద్దరికి, గణితంలో 100/100మార్కులు 11 మందికి, సైన్స్ లో 100/100 మార్కులు ఆరుగురికి, సోషల్ లో 100/100 మార్కులు ఇద్దరు సాధించారు. వీరికి భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ ,వైస్ చైర్మన్ హనుమంతరావు, డైరెక్టర్ సాకేత్ రామ్ ,జోనల్ ఆఫీసర్ జె.వి. శ్రీనివాస్ , ప్రిన్సిపల్ సిహెచ్ .రవి మరియు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.

# 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో మండల టాపరుగా బీ. సతీష్



జనం న్యూస్ మే1 రావికమతం విలేఖరి గుమ్మడి వెంకటేశ్వరరావు మండలంలో మరుపాక ఆదర్శ పాఠశాల విద్యార్థి 10వ తరగతి పరీక్ష ఫలితాలలో మండల స్థాయిలో సత్తా చాటాడు. మరుపాక మోడల్ స్కూలుకు చెందిన బేరా సతీష్ 585 మార్కులు సాధించి మండలంలో టాపర్గా నిలిచాడు. మండలంలో 729 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు లో పాల్గొనగా వీరిలో 651 మంది ఉత్తీర్ణత సాధించినట్లు విద్యాశాఖ వర్గాలు తెలిపాయి. వీరిలో సతీష్ 585 మార్కులు సాధించి మండలంలోని ప్రథమ స్థానంలో నిలిచాడు. మరుపాక మోడల్ స్కూల్లో 50 మంది విద్యార్థులు 500 లకు పైగా మార్కులు పొందారు దీంతో పాఠశాల 98% ఉత్తీర్ణత సాధించడం జరిగిందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కే. సత్య సునీల్ తెలిపారు. మండల లో ప్రథమ స్థానంలో నిలిచిన సతీష్ ను ప్రిన్సిపాల్ కె సత్య సునీల్ ,పాఠశాల చైర్మన్ కాశెట్టి రాజు, విద్యార్థి తల్లి దండ్రులు, ఉపాధ్యాయ సిబ్బంది పలువురు ఆయనను అభినందించారు.

# ఎగ్జిట్ పోల్ రిజల్ట్స్ వచ్చేశాయ్.. ఏయే రాష్ట్రాల్లో ఎవరిది ఆధిపత్యం అంటే.




జనం న్యూస్ ఏప్రిల్ 30 వికారాబాద్ బ్యూరో తాజాగా జరిగిన 5 రాష్ట్రాల ఎన్నికలు దేశంలో ప్రధానపార్టీలకు అత్యంత కీలకం. జాతీయ పార్టీలు అయిన కాంగ్రెస్, బీజేపీలకే కాదు.. దేశ రాజకీయాలను శాసిస్తున్న ప్రాంతీయపార్టీలు TMC, DMK, లెఫ్ట్ పార్టీల భవితవ్యం కూడా ఈ ఫలితాలపై ఉంటుంది. పశ్చిమబెంగాల్‌లో బీజేపీకి, టిఎంసీకి మధ్య పెద్ద యుద్ధమే జరిగింది. అక్కడ ఎవరు గెలుస్తారన్నది దేశవ్యాప్తంగా ఆసక్తిరేపుతోంది. వరుసగా నాలుగోసారి గెలుపు లక్ష్యంగా మమత బెనర్జీ సర్వశక్తులూ ఒడ్డారు.. ఒక్కో అడుగు వేసుకుంటూ ప్రధాన ప్రత్యర్థిగా మారిన బీజేపీ విజయాన్ని నరేంద్రమోదీ, అమిత్‌షాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. హ్యాట్రిక్ విజయాలతో దూకుడుమీద ఉన్న టీఎంసీకి బ్రేకులు వేస్తుందా? అటు తమిళనాడు ఎన్నిక కూడా అత్యంత కీలకం. సౌత్‌ఇండియాలో అతిపెద్ద రాజకీయశక్తుల్లో ఒక్కటైన DMK వరసగా రెండోవిజయం కోసం తహతహలాడుతోంది. జయలలిత మరణం తర్వాత బీజేపీతో జతకట్టిన AIDMK కూడా విజయంపై ధీమాగా ఉంది. వీరి మధ్య పోటీలో నటుడు విజయ్ సారథ్యంలోని TVK ప్రధానశక్తిగా అవతరించారు. ఆయన కింగ్ అవుతారా? కింగ్ మేకర్ అవుతారా అంటూ చర్చలు మొదలయ్యాయి. ఇక కేరళంలో హ్యాట్రిక్ విజయంపై లెఫ్ట్ ఫ్రంట్ ఆశలుపెట్టుకుంది. అయితే కాంగ్రెస్ నేతృత్వంలోని UDF బలంగా ఉంది. వారి మధ్య పోటీ నువ్వా- నేనా అన్నట్టుగా ఉంది. ఇక అసోంలో హిమంత మరోసారి సీఎం కావాలన్న లక్ష్యంతో ఊరూవాడా ప్రచారం చేశారు. హిందుత్వ అజెండాగా బలంగా జనాల్లోకి తీసుకెళ్లారు. అటు ప్రత్యర్థి పార్టీలు కూడా తమదైన మతపరమైన అస్త్రాలతో యుద్ధం చేయాల్సి వచ్చింది. ఇక కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్న పుదుచ్చేరిలో NR కాంగ్రెస్ విజయంపై ధీగా ఉండగా.. కాంగ్రెస్ కూటమి గట్టి పోటీ ఇస్తోంది. కొత్తగా రంగంలో దిగిన విజయ్ పార్టీ TVKప్రభావం కూడా ఇక్కడ ఉంటుంది. కేరళలో యూడీఎఫ్ సర్కార్ అని అంచనా వేసిన పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్ కేరళలో అధికార మార్పు సంప్రదాయానికే మళ్లీ రాష్ట్ర ప్రజలు ఓటేశారని పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్ సర్వేలో తేలింది. కేరళలో వరుసగా 2016, 2021లో అధికారంలోకి వచ్చిన వామపక్షాల ఎల్‌డీఎఫ్ కూటమికి ఈ సారి భంగపాటు తప్పదని, కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమికి పీఠం ఖాయమని సర్వేలో వెల్లడైంది. 140 అసెంబ్లీ స్థానాలున్న కేరళలో మెజార్టీకి 71 సీట్లలో గెలవాలి. కేరళ 2026 అసెంబ్లీ ఎన్నికల్లో యూడీఎఫ్ 75-85, ఎల్‌డీఎఫ్ 55-65, ఎన్డీఏ 0-3 స్థానాల్లో గెలిచే అవకాశాలున్నాయని సర్వేలో తేలింది. యూడీఎఫ్ కూటమి ఎల్‌డీఎఫ్ కంటే 2 శాతం ఆధిక్యత కనబరుస్తుందని సర్వేలో వెల్లడైంది. ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం పనితీరుపై సర్వేలో 55.1 శాతం సంతృప్తి వ్యక్తం చేసినా ఎల్‌డీఎఫ్‌కు మళ్లీ అధికారం కట్టబెట్టకపోవడం ఇక్కడ విశేషం. ఎల్‌డీఎఫ్‌కు మరోసారి అవకాశం ఇవ్వమని 42 శాతం చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా పినయర్ విజయన్‌కు 22.3 శాతం మద్దతివ్వగా, కాంగ్రెస్ నేత సతీషన్‌కు 14.5 శాతం మద్దతిచ్చారు. ఎన్నికల్లో పార్టీకి ప్రాధన్యతిచ్చామని 51.8 శాతం చెప్పగా, 33.1 శాతం మంది అభ్యర్థులను బట్టి ఓటు వేశామని చెప్పారు. కేరళలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభావం నామమాత్రంగానే కనిపించింది. రాష్ట్రంలో ఎన్డీఏ మూడో ప్రత్యామ్నాయంగా ఎదగలేదని సర్వేలో వెల్లడైంది. 59.4 శాతం మంది రాష్ట్రంలో మూడు ఫ్రంట్ అవసరం లేదని సర్వేలో చెప్పారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంపై 50.9 శాతం అసంతృప్తి వ్యక్తం చేశారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వం ప్రచారంపై కేరళలో ఆసక్తి కనిపించలేదు. ఎల్డీఎఫ్, యూడీఎఫ్ కూటముల మధ్య ముఖాముఖి పోటీ జరిగిన కేరళలో పదేళ్ల వామపక్ష ప్రభుత్వానికి ప్రజలు బ్రేకులు వేసినట్టు పీపుల్స్ పల్స్ సర్వేలో తేలింది. అస్సాంలో హ్యాట్రిక్ దిశగా బీజేపీ... అస్సాంలో బీజేపీ నేతృత్వంలోని నార్త్ ఈస్ట్ డెమొక్రాటిక్ అలెయెన్స్ (ఎన్‌ఈడీఏ) వరుసగా మూడోసారి అధికారంలోకి రానుందని పీపుల్స్ పల్స్ సర్వేలో వెల్లడైంది. ఎన్డీఏ కూటమి ఇక్కడ ఎన్‌ఈడీఏగా పిలువబడుతుంది. అస్సాంలో 126 అసెంబ్లీ స్థానాలుండగా మెజార్టీకి 64 స్థానాలు కావాలి. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి 68-72 స్థానాలు, కాంగ్రెస్ పార్టీకి 22-26 స్థానాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని సర్వేలో వెల్లడైంది. ఎన్‌ఈడీఏ కూటమిలో బీజేపీ మిత్రపక్షాలైన అసోం గణ పరిషత్ (ఏజీపీ) 7-10, బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్ (బీపీఎఫ్) 8-9 స్థానాల్లో గెలిచే అవకాశాలుండడంతో ఎన్డీఏ కూటమి 90 స్థానాలకు చేరుకోవచ్చు. బీజేపీ 38.6 శాతం, కాంగ్రెస్ 36.5 శాతం ఓట్లు పొందే అవకాశాలున్నాయని సర్వేలో తేలింది. అస్సాం ఎన్నికల్లో తెలంగాణ మాజీ గవర్నర్ తమిళ సై మైలాపూర్‌లో బీజేపీ తరఫున పోటీ పడుతుండగా ఆమె టీవీకే చేతిలో ఓడిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి.తమిళనాడు బీజేపీ చీఫ్ నయనార్ నాగేందర్ పోటీ పడుతున్న సత్తూరులో ఆయన గెలిచే అవకాశాలున్నట్లు సర్వేలో తేలింది. సినీ నటుడు దివంగత విజయ్‌కాంత్ సతీమణి, డీఎండీకే చీఫ్ ప్రేమలత గతంలో విజయ్‌కాంత్ గెలిచిన విరుదాచలం నుండి పోటీ పడుతుండగా ఆమె మూడో స్థానానికే పరిమితమయ్యే అవకాశాలున్నాయి. తమిళ రాజకీయాల్లో వృద్ధ నేత. కరుణానిధి సన్నితులైన 86 ఏళ్ల దురై మురుగన్ డీఎంకే తరఫున కాట్పడి నుండి పోటీ పడుతుండగా ఆయన ఇప్పుడు పదకొండవ సారి గెలిచే అవకాశాలున్నాయి. ఏఐడీఎంకే మిత్రపక్షం పీఎంకే చీఫ్ అన్బుమణి రాందాస్ సతీమణి సౌమ్య అన్బుమణి రాందాస్ ధర్మపురి నుండి పోటీ చేస్తుండగా ఆమె టీవీకే నుండి గట్టి పోటీ ఎదుర్కొంటున్నారు. డీఎంకే ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు టీవీకే, ఏఐడీఎంకే మధ్య చీలిపోతున్నాయి. టీవీకే, పీఎమ్‌కే (ఆర్), శశికళ కూటమితో ఏఐడీఎంకే నష్టపోతోంది. ముఖ్యంగా ఏఐడీఎంకే ట్రెడిషనల్ ఓటు బ్యాంకు అయిన తేవర్ శశికళ కూటమి, ఓపీఎస్ వల్ల, వన్నియార్ ఓటు పీఎమ్‌కే (ఆర్) పార్టీ వల్ల నష్టపోతుంది. తద్వారా గ్రాస్ రూట్‌లో ఏఐడీఎంకే చాలా స్థానాల్లో దెబ్బతింది. ఎస్సీ యూత్ టీవీకే ఆకర్షించగా, వీసీకే మద్దతుతో డీఎమ్‌కే తన ఎస్సీ ఓటు బ్యాంకు పదిలపరుకుంటుంది. విజయ్ వల్ల డీఎంకే కొంత క్రిస్టియన్ ఓట్లు కోల్పోపోతున్నప్పటికీ, ముస్లింలు డీఎంకే వైపే మొగ్గు చూపారు. డీఎంకే ప్రభుత్వ పథకాలతో మహిళలు ఆ కూటమి వైపు మొగ్గు చూపారు. పుదిచ్చేరిలో మళ్లీ ఏన్‌డీఏనే... కేంద్ర పాలిత ప్రాంతం పుదిచ్చేరిలో ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామి నేతృత్వంలో ఎన్డీఏ కూటమి మరోసారి అధికారం చేపట్టనుందని పీపుల్స్ పల్స్ సర్వేలో వెల్లడైంది. పుదుచ్చేరిలో 30 స్థానాలుండగా మెజార్టీకి 17 స్థానాలు కావాలి. మరో మూడు నామినేటెడ్ స్థానాలున్నాయి. పుదుచ్చేరిలో ఎన్డీఏ కూటమి 16-19 స్థానాలు, సెక్యూలర్ ప్రొగ్రెసివ్ (ఎస్‌పీఏ) కూటమి 10-12 స్థానాలు, ఇతరులు 1-2 స్థానాలు గెలిచే అవకాశాలున్నట్లు సర్వేలో తెలింది. 2026అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ 34 నుండి 36 శాతం, ఎస్‌పీఏ కూటమి 30 నుండి 32 శాతం, టీవీకే, ఎన్‌ఎమ్‌కే కూటమి 15 నుండి 17 శాతం, ఎన్‌టీకే 4 నుండి 6 శాతం, వీసీకే 1 నుండి 3 శాతం, ఇతరులు 2 నుండి 5 శాతం ఓట్లు పొందే అవకాశాలున్నట్లు సర్వేలో వెల్లడైంది. ఎన్డీఏ కూటమిలోని ఏఐఎన్‌ఆర్‌సి పార్టీ 10-12 సీట్లతో అత్యధిక స్థానాలు గెలిచిన పార్టీగా నిలవనుంది. ఎన్డీఏలోని బీజేపీ 5-6 స్థానాలు, ఎల్‌జేకే 1-2, ఏఐఏడీఎమ్‌కే 0-1 స్థానాలు గెలవొచ్చు. ఎస్‌పీఏ కూటమిలోని డీఎమ్‌కే 6-8, కాంగ్రెస్ 1-3 స్థానాలు, టీవీకే, ఇతరులు 1-2 స్థానాలు గెలిచే అవకాశాలున్నాయని సర్వేలో తేలింది. పుదుచ్చేరిలో ఎన్డీఏ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలు ఆ కూటమి విజయానికి దోహదం చేస్తున్నాయి. పుదిచ్చేరిలో దాదాపు 68 శాతం మంది ముఖ్యమంత్రిగా ఎన్.రామస్వామికి మద్దతిస్తున్నారు. ఎన్డీఏ ప్రభుత్వానికి మరోసారి అవకాశమిస్తామని దాదాపు 60 శాతం చెప్పగా, 36 శాతం మరోసారి అవకాశమివ్వమని చెప్పారు. పుదిచ్చేరి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తోడ్పాటు అవసరమని దాదాపు 65 శాతం మంది అభిప్రాయపడ్డారు. పుదిచ్చేరిలో అభివృద్ధికి సంబంధించి 56 శాతం మంది ఏఐఎనఆర్‌సికి మద్దతివ్వగా, 24 శాతం మంది కాంగ్రెస్‌కు మద్దతిచ్చారు.

# మహిళా స్త్రీ శక్తి భవనం, స్వచభారత్ ఐ హెచ్ ఎల్ సులబ్ కాంప్లెక్స్ బిల్డింగ్ పరిశీలన చేసిన డి ఆర్ డి ఓ పీ డి శేఖర్ రెడ్డి.



జనం న్యూస్ ప్రతినిధి శ్రీరమణ ఏప్రియల్ 30 తేది 2026 పీ.ఏ. పల్లి మండలం నలొండ జిల్లా న్యూస్.

పీ.ఏ.పల్లి మండలం లోని అంగడిపేట గ్రామ పంచాయతీకి నలొండ జిల్లా డి ఆర్ డి ఓ పీ డి శేఖర్ రెడ్డి గ్రామ పంచాయతీ స్త్రీ శక్తి భవనం స్వచభారత్ ఐ హెచ్ ఎల్ సులబ్ కాంప్లెక్స్ బిల్డింగ్ లను పరిశీలన చేశాడు. త్వరితగతిన పూర్తి చేయాలని సూచించాడు. ఈ కార్యక్రమంలో అంగడిపేట సర్పంచ్ రామావత్ శ్రీను, పీ డి శేఖర్ రెడ్డి, ఎంపిడిఓ చంద్రమౌళి, ఈ సి రామావత్ రాజు నాయక్, ఎం పీ ఓ శేఖర్ రెడ్డి, పీ.ఏ.పల్లి మండల కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.


Regd.No - ESD AA 59114845

# పదవ తరగతి ఫలితాలలో ‘’విజయ భేరి’ ‘‘కారంపూడి సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్



జనం న్యూస్ బ్రిది 30.4.26 పల్నాడు జిల్లా కారంపూడి మండలం కేంద్రమైన స్థానిక సెయింట్ జాన్స్ స్కూల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ టెన్త్ ఫలితాలలో మండలం ప్రథమ స్థానం సయ్యద్ హైదర్ వలీ 584 తృతీయ కొమర శ్రావణి582 ద్వితీయ కొత్త మని దీప్తి 569 మార్కులు సాధించారు టెన్త్ క్లాస్ పరీక్ష హాజరైన వారు 50 మంది గాను ఫస్ట్ క్లాస్ 44 సెకండ్ క్లాస్ 6 సాధించారు.500 మార్కులు సాధించి వారిలో27 మంది విద్యార్థులును స్కూల్ కరస్పాండెంట్ మద్రి అనిల్ కుమార్ శుభాకాంక్షలు తెలియపరిచారు. స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ బినోమ స్కూల్ సిబ్బంది మరియు తల్లిదండ్రులు శుభాకాంక్షలు



# బాలల, మహిళల భద్రత మరియు, డ్రగ్స్, బాల్య వివాహాల నిర్మూలన అంశం పై అవగాహనా కార్యక్రమం



జనం న్యూస్ 30 ఏప్రిల్ 2026 జిల్లా బ్యూరో ఇన్చార్జి జోగులాంబ గద్వాల్ జిల్లా విష్ణు వర్ధన్ గౌడ్ జోగులాంబ గద్వాల జిల్లా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గద్వాల జిల్లా గోనుపాడు పోలిటెక్నిక్ కళాశాలలో బుధవారం ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు బాలల, మహిళల భద్రత మరియు ,డ్రగ్స్, బాల్య వివాహల నిర్మూలన అంశం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.యువత క్రమశిక్షణ తో నడుచుకుంటేనే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని, అలాగే దేశ భవిష్యత్ ను నిర్ణహించే నేటి యువత డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. బాల్యవివాహల వల్ల బాలికలు మంచి భవిష్యత్తు ను కోల్పోవడం తో పాటు అనారోగ్యం పాలు అవుతారని, బాలల సంక్షేమన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వాలు బాలలకు పౌష్టిక ఆహారం అందించడం తోపాటు విద్య, వైద్య సదుపాయాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్తు ను నిర్మించుకోవాలని, జీవితంలో సెటిల్ అయ్యాకే పెళ్లి గురించి ఆలోచించాలని బాలికలకు సూచించారు.యువత తమ చుట్టూ బాల్యవివాహాలు జరిగితే పోలీస్ వారికి సమాచారం ఇవ్వడం తో పాటు వాటిని అడ్డుకొని తల్లి తండ్రులను చైతన్యం చెయ్యాలని అన్నారు యువత విద్య అంటే ఉద్యోగం, డబ్బు సంపాదించడం ఒక్కటే కాదని తాము చైతన్యం అవుతూ సమాజంను చైతన్య పరచాలని అన్నారు. లక్ష్య సాధనను ముందుగా నిర్ణహించుకొని ప్రణాళిక బద్దంగా ముందుకు సాగాలని అన్నారు. ఏ స్థాయి కి వెళ్ళిన అందుకు కారణం అయినా గురువులను మరువకూడదని అన్నారు సమాజాన్ని పట్టి పిడుస్తున్న డ్రగ్స్ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మత్తు పదార్థాలు ముందు ఒక అలవాటు గా వాడకం మొదలు అయి అవి దొరకక పోయిన, వినియోగించక పోయిన ఆరోగ్యం క్షినించి అవి లేకపోతే జీవించలేని స్థాయికి వెళ్ళిపోతామనీ, డ్రగ్స్ వల్ల నర్వస్ సిస్టం నాశనం అయి ఆరోగ్యం క్షినిస్తుందని, దేశ భవిష్యత్ ను నిర్ణహించే నేటి యువత అలాంటి వ్యాసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. దేశ భవిష్యత్ యువత చేతులలో ఉందని, క్రమశిక్షణ తో మేలుగుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు భవిష్యత్ లోను డ్రగ్స్ కు దూరంగా ఉంటామని గట్టిగ నిర్ణహించుకోవాలని తెలియజేస్తూ సెల్ఫీ ఫోటో దిగడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ అధికారి సునంద పోలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రామ్ మోహన్ రావు, వైద్య అధికారి ప్రదీప్ డి సి పి ఓ నరసింహ,అబ్కారి శాఖ ఎస్సై లు కృష్ణ, వెంకటేష్,రూరల్ ఎస్సై శ్రీకాంత్, కళాశాల స్టాఫ్ మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్టేట్ ర్యాంక్ సాధించిన నంద్యాల నారాయణ విద్యా సంస్థలు



జనం న్యూస్ 01/05/2026, నంద్యాల టౌన్ రిపోర్టర్ కోనేటి వెంకటేశ్వర్లు పదవ తరగతి పరిక్షా ఫలితాలలో మా నంద్యాల నారాయణ పాఠశాల విద్యార్తులు అద్భుత ప్రతిభ కనబరిచి 100% ఉత్తీర్ణత సాధించిన మరియు గరిష్టంగా 597 మార్కులు సాధించి ప్రథమ స్థానాన్ని పొందారు. అదే విధంగా 596, 595, 594,593, 592, 591, మార్కులు మరియు 590 పైన మార్కులు సాధించిన వారు 7 మంది ఉండడం గర్వించ దగ్గ విషయం.

అదే విధంగా 580కి పైగా 20 మంది, 550 కి పైగా 57 మంది, 540 కి పైగా 67 మంది, 500 లకు పైగా 92 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. మొత్తం విద్యార్థులు సగటు మార్కులు 530 గా నమోదయ్యాయి. అదే విధంగా మొత్తం 116 మంది విద్యార్థులు పరిక్షకు హాజరు కాగా తెలుగులో 84 మంది, హిందీలో 59 మంది, ఇంగ్లీషులు 62 మంది, మాథ్స్ లో 15 మంది, సైన్స్ 52 మంది, సోషల్ లో 90 మంది, 90 మార్కులకు పైగా సాధించడం జరిగింది. మరియు 60% మంది విద్యార్థులు 90% పైగా మార్కులు సాధించారు. ఈ ఫలితాలు మా పాఠశాలలోని నాణ్యమైన బోధన, ఉపాధ్యాయుల కృషి మరియు ఉపాధ్యాయులు, కృషి మరియు విద్యార్థుల కఠిన శ్రమకు నిదర్శనం పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు తల్లితండ్రులు అందరూ ఈ విజయానికి కారణమయ్యారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరచిన విద్యార్థులను నంద్యాల నారాయణ విద్యా సంస్థల AGM ప్రశాంత్ , RI చంద్ర మౌళీశ్వర్ రెడ్డి, ప్రిన్సిపల్స్ రవీంద్ర, మరియు అంజనిదేవి అభినందించారు. మరియు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.






# ఆంధ్రజ్యోతి విలేఖరి హత్యకు కారకులైన వారిని వెంటనే శిక్షించాలని తహసిల్దార్ కు వినతి పత్రం..



జనం న్యూస్ 30 ఏప్రిల్ 2026 బండి ఆత్మకూరు మండలం,శ్రీశైలం నియోజకవర్గం, నంద్యాల జిల్లా : మండల కేంద్రంలో గురువారం నాడు వర్కింగ్ జర్నలిస్టులు చిత్తూరు జిల్లా వీ.కోటలో ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డిని హత్యకు కారకులైన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని నినాదాలు చేసి మండల తహసీల్దార్ పద్మావతి కి వినతి పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ... జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. హత్యకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని, జర్నలిస్టులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.తహసీల్దార్ పద్మావతి వినతి పత్రాన్ని స్వీకరించి, ఉన్నతాధికారులకు పంపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ విలేకరులు పాల్గొన్నారు.

# సాయగౌడ్ చాయ్ హోటల్ దగ్గర వెకిల్స్ రోడ్డు పైన పెట్టడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు




జనం న్యూస్ 30 ఏప్రిల్ కామారెడ్డి టౌన్ పరిధిలో లోని మున్సిపల్ ఆఫీస్ ముందు బ్యాంకు లు వున్నాయి నిత్యం చాలా మంది ప్రజలు వస్తారు యూ టార్న్ వున్నది రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు అవుతుంది ఎన్ని సార్లు చెప్పిన సాయగౌడ్ చాయ్ హోటల్ సిబ్బంది మారడం లేదు ఇట్టి విషయం పైన ట్రాఫిక్ పోలీస్ స్పందించి కామారెడ్డి సి ఐ చర్యలు తీసుకోవాలి స్థానికులు ఆవేదన కామారెడ్డి టౌన్.

# ప్రతి ఒక్కరూ తమ హక్కులను వినియోగించుకోవాలి.



జనం న్యూస్ ఏప్రిల్ 30 రిపోర్టర్ ఉపేందర్ నడిగూడెం ) మండల పరిధిలోని రత్నవరం గ్రామ ఎస్సీ కమిటీ హాల్ లో గురువారం పౌర హక్కుల దినోత్సవ అవగాహన సభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ మన్సూర్ అలీ , ఎస్.ఐ అజయ్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీను, హాస్టల్ వార్డెన్ లు హాజరై మాట్లాడారు. డా. బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి కల్పించిన ప్రాథమిక హక్కులు, సమానత్వం, స్వేచ్ఛ, విద్య, రక్షణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ హక్కులను వినియోగించు కోవడంతో పాటు, రాజ్యాంగ బద్ధమైన బాధ్యతలను కూడా క్రమశిక్షణతో నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, జి పి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మిడివరం భాష్యం విద్యార్థుల మార్కుల ప్రభంజనం




జనం న్యూస్ మే 1ముమ్మిడివరం ( ప్రతినిధి గ్రంధి నానాజీ) ముమ్మిడివరం భాష్యం 10వ తరగతి విద్యార్థులు ఉత్తమ మార్కులతో ,వంద శాతం ఉత్తీర్ణతతో తమ సత్తాచాటారు. డి సూర్య దీపిక 588/600, ఎల్ ఆర్ ఎస్ ఎస్ ప్రశాంతి 586/600 , పి దీప్తి సాయి గంగోత్రి 585/600 .56 మంది కి 56 మంది ఉత్తీర్ణిత అయ్యారు. భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ ,వైస్ చైర్మన్ హనుమంతరావు, డైరెక్టర్ సాకేత్ రామ్ ,జోనల్ ఆఫీసర్ జె.వి. శ్రీనివాస్ , హెడ్ మాస్టర్ కార్తీక,ప్రిన్సిపాల్ నాగేంద్ర మరియు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.

# వివాహ వేడుకలకు హాజరైన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.



జనం న్యూస్ , ఏప్రిల్ 30 రొంపిచర్ల మండలం, రిపోర్టర్ భీమనేని బాలకృష్ణ, రొంపిచెర్ల మండలం పెద్దగొట్టి గల్లు గ్రామంలోని వీఎంఆర్ కన్వెన్షన్ హాలులో నిర్వహించిన వివాహ వేడుకలకు మాజీ మంత్రి, పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కోట వెంకటరమణ, కోట లక్ష్మీకాంత దంపతుల కుమార్తె కోటా సుష్మ, చామంతుల వీరప్ప, చామంతుల నాగమ్మల కుమారుడు చామంతుల కృష్ణ మహేష్ వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నూతన వధూవరులు కోటా సుష్మ, చామంతుల కృష్ణ మహేష్ లను ఆశీర్వదిస్తూ, సుఖసంతోషాలతో పిల్లాపాపలతో నిండు నూరేళ్లు ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. వివాహ వేడుకలకు విచ్చేసిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రెడ్డిశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయశేఖర్, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ కరీముల్లా, నాయకులు సూర్యనారాయణ రెడ్డి, శ్రీనాథ్ నాయుడు, అల్లాబక్షు, మహబూబ్ బాషా, ప్రేమానందం, నీరజాక్షులు, సురేంద్ర, సైపుల్లా ఖాన్, ఓబులేసు, అమరనాథ్ రెడ్డి, రమణ, మునిక్రిష్టా రెడ్డి, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.




# నూతన వధూవరులను ఆశీర్వదించిన మార్కెట్ కమిటీ చైర్మన్



జనం న్యూస్1.5.2026, మెదక్ జిల్లా చేగుంట మండలం ప్రతినిధి అన్నం ఆంజనేయులు నూతన వధూవరులను ఆశీర్వదించిన తొగుట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్) సిద్దిపేట పద్మనాయక కల్యాణ మండపంలో తుక్కాపూర్ మాజీ సర్పంచ్ చిక్కుడు చంద్రం బిజెపి మండల అధ్యక్షుడు కుమార్తె వివాహ వేడుకకు తొగుట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన దంపతులకు పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొగుట సర్పంచ్ కొండల్ రెడ్డి, తొగుట ఎస్సై రవికాంత్, సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్, లింగంపేట సర్పంచ్ గొడుగు నర్సింలు, కూచి మహిపాల్ రెడ్డి, ఉల్లెంగుల సాయికుమార్, స్వామి, లింగంపేట ఉప సర్పంచ్ మురళి,చెరుకు అజయ్ రెడ్డి, విజయ్ కుమార్, కలిముద్దీన్, గోవర్ధన్, దామోదర్, కొండల్ రెడ్డి, కనకరెడ్డి, తొగుట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిక్కుడు ఉప్పలయ్య, శ్రీనివాస్ రెడ్డి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విజయభేరి...

**★బలిజిపేట మండలంలో 93% ఉత్తీర్ణత... ★591 మార్కులతో జిల్లా తృతీయ స్థానం సాధించిన దుర్గా శిరీష...**



జనం న్యూస్ 1/5/2026 బలిజిపేట ప్రతినిధి పి జయరాం -:గురువారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో బలిజిపేట మండలం 93% ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ 1 సామల సింహాచలం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది మండలంలో గల తొమ్మిది జిల్లా పరిషత్ హై స్కూల్స్, కేజీబీవీ తో కలిపి పది పాఠశాలల నుండి మొత్తం 422 మంది విద్యార్థులకు గాను 385 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. అరసాడ, చిలకలపల్లి హైస్కూల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల నుండి 91 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారన్నారు. పెద పెంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పి దుర్గా శిరీష అత్యధికంగా 591 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానం అదేవిధంగా జిల్లాలో తృతీయ స్థానం సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా మండల స్థాయిలో వంతరాం జడ్పీ హైస్కూల్ విద్యార్థిని గోర్జి ఝాన్సీ 586 మార్కులతో ద్వితీయ స్థానం, అజ్జాడ హైస్కూల్ విద్యార్థి ఎల్ పవన్ కుమార్ 583 మార్కులతో తృతీయ స్థానం సాధించడం జరిగిందన్నారు. మండలంలోని రెండు ప్రైవేట్ పాఠశాలల నుండి 85 మందికి గాను 85 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అద్భుతమైన ఫలితాలు సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ, ఇందుకు కృషి చేసిన హెచ్ఎం లను ఉపాధ్యాయులను అభినందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మండలం నుండి జిల్లా స్థాయిలో 591 మార్కులతో తృతీయ స్థానం సాధించిన పి దుర్గా శిరీష కు మరియు బలిజిపేట మండలంలో పదవ తరగతి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థు లందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.



# వి ఓ ఏ లకు నీరు, పారిశుధ్యం పరిశుభ్రత పై ఒకరోజు శిక్షణా కార్యక్రమం





జనం న్యూస్1.5.2026, మెదక్ జిల్లా చేగుంట మండలం ప్రతినిధి అన్నం ఆంజనేయులు మెదక్.జిల్లా చేగుంట మండలం దుబ్బాక నియోజకవర్గం. మహిళా అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గ్రామస్థాయి సిబ్బంది అయిన ' విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్ ' ఓబీ ల కోసం నీరు, పారిశుధ్యం మరియు పరిశుభ్రత అంశాలపై అవగాహన పెంపొందించేందుకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ శిక్షణలో సురక్షిత తాగునీరు, పారిశుధ్యం, ఆరోగ్యకరమైన జీవనశైలి, మరుగుదొడ్ల వినియోగం, ఇంటి పరిసరాల పరిశుభ్రత ఘన వ్యర్థాల నిర్వహణ వంటి ముఖ్య అంశాలపై విపులంగా చర్చ జరిగింది.మహిళా అభివృద్ధి సంస్థ తరపున వాష్ తెలంగాణ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ బ్రహ్మచారి పాల్గొని, సురక్షితమైన తాగునీరు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్ల ప్రాముఖ్యతపై వివరించారు. మంచి నీటి మూలాల వినియోగం, చేతులు కడుక్కోవడం యొక్క ప్రాముఖ్యత, ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎలా అధిగమించాలో సూచనలు అందించారు. అప్మాస్ సంస్థ ద్వారా ఆర్వో వాటర్ ప్లాంట్ మహిళా సభ్యులు పెట్టుకుంటే రెండు లక్షల రూపాయలు సబ్సిడీ మరియు కమ్యూనిటీ బోర్ వెల్ వేసుకున్నా వారికి 25 వేల రూపాయలు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ప్రాజెక్టు అధికారి శ్రీమతి అనిత మాట్లాడుతూ గ్రామాల్లో శుభ్రతపై అవగాహన పెంపొందించడం వి ఓ ఏ స్ యొక్క ప్రధాన బాధ్యత అని తెలిపారు. ప్రతి కుటుంబానికి సమయానికి సరైన సమాచారం అందించడంతో పాటు, ప్రతి ఇంటిలో మరుగుదొడ్ల నిర్మాణాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సూచించారు. అదేవిధంగా, ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామస్థాయిలో అమలు చేయాలని సంఘాల ద్వారా ప్రజలకు విస్తృతంగా చేరవేయాలని అప్మాస్ ప్రతినిధులు సూచించారు. ఏపీఎం దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంఘ సమావేశంలో వాష్ అంశాన్ని ఒక ముఖ్య అజెండాగా చేర్చి, ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. శిక్షణలో పాల్గొన్న వి ఓ ఏ ఎస్ ఈ కార్యక్రమం తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని పేర్కొంటూ, ఈ అంశాలను గ్రామస్థాయిలో అమలు చేసి కుటుంబాల ఆరోగ్యాన్ని మెరుగు పరచేందుకు కృషి చేస్తామని తెలిపారు. శిక్షణను నిర్వహించిన అధికారులకు వారు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో (సీసీలు), మండల సమాఖ్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నాయి బ్రాహ్మణులకు అట్రాసిటి చట్టం వర్తింప జేయాలని పొన్నం ప్రభాకర్ కు వినతి:స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరాల వెంకటస్వామి



జనం న్యూస్ 30 ఏప్రిల్ 2026 (కరీంనగర్ రిపోర్టర్ కదారి అయిలయ్య) కరీంనగర్ జిల్లాలోని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరాల వెంకటస్వామి ఆధ్వర్యములో రాష్ట్ర రవాణా శాఖ & బి.సి.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం అదించడం జరింగింది. విన్నపం కరీంనగర్లో ఏప్రిల్ 25, 2026 ఉదయం 7:30 గంటలకు న్యూ ప్రజా హెయిర్ స్టైల్స్ సెలూన్ నిర్వాహకుడు పగడాల రాము (50) షాపును శుభ్రం చేస్తున్నాడు ఈ సమయంలో కరీంనగర్ త్రీ టౌన్ ఎస్.ఐ ఎన్ చైతన్య చందర్ సెలూన్ షాప్ కి వచ్చాడు షాప్ శుభ్రం చేస్తున్న పడాల రాము అన్న కొద్దిసేపు కూర్చోండి అని అన్నారు కాసేపు ఆగమంటావా అంటూ ఆగ్రహంతో ఊగిపోయిన ఎస్.ఐ నానా బూతులు తిట్టుకుంటూ శౌరవృత్తిదారుడైన పగడాల రాముని తిట్టడమే కాకుండా చెంపపై రెండు దెబ్బలు వేయడం జరిగినది ఈతతంగమంతా సెలూన్ లో ఉన్న సిసిటీవీ కెమెరాలో రికార్డు అయ్యాయి. ఈ సంఘటనపై బాధితుడు పగడాల రాము త్రీ టౌన్ లో తనపై అకారణంగా అసభ్య పదజాలంతో దూషిస్తూ చేయి చేసుకున్న ఎస్.ఐపై చర్య తీసుకోవాలని తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి వెంటనే విచారణ జరిపి పగడాల రాముపై దాడి చేసిన ఎస్ఐ చైతన్య చందర్ ను సస్పెండ్ చేశారు. ఈ సంఘటనపై స్థానిక నాయి బ్రాహ్మణ సంఘం పెద్దలు పగడాల రాముకు మద్దతుగా ఆందోళన చేపట్టి అండగా నిలిచారు పగడాల రాముకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని నాయి బ్రాహ్మణులు తమ ఐక్యతను చాటారు. ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా ఉండాలంటే ఏపీ ప్రభుత్వం ఇచ్చిన విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ అట్రాసిటి యాక్ట్ జీవో ఇవ్వాలని కోరుతున్నాం. ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో బ్యాక్ వరల్డ్ క్లాసెస్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా జి.ఓ.యం.యస్. No.50, తేది:07/08/2022 విడుదల చేయడం జరిగినది ఈ జీవో ప్రకారం ఏపీలోని నాయి బ్రాహ్మణుల పట్ల అసభ్యకరంగా మంగలి, మంగలోడ, మంగల్లి బొచ్చు గొరిగేటోడా, కొండ మంగలోడా అని నాయి బ్రాహ్మణులను కించపరిచే విధంగా మాట్లాడిన వారిపై చర్యలు తీసుకునే విధంగా. జి.ఓ.యం. యస్. నెం.50 ఉపయోగపడుతుంది అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో నాయి బ్రాహ్మణులకు రక్షణ కల్పించే విధంగా జీ.వో ఇవ్వాలని కోరుచున్నాము. రవాణా అండ్ బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వారు అసెంబ్లీలో చర్చించి నాయి బ్రాహ్మణుల మనోభావాలు దెబ్బ తినకుండా నాయి బ్రాహ్మణులకు రక్షణ కవచంగా ఈ జీ.వో ఇప్పించవలసిందిగా కోరడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి రికమండ్ చేస్తానని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమము లో అవుదుర్తి విజయ్ కుమార్. శ్రీరాముల బాల సురేందర్. గర్షకుర్తి రాజు తదిత తదితరులు పాల్గొని మెమోరాండం అందించడం జరిగింది.

# దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

★నడిగూడెం ఎస్సై అజయ్ కుమార్




జనం న్యూస్ ఏప్రిల్ 30 రిపోర్టర్ ఉపేందర్ నడిగూడెం ) వేసవి కాలంలో దొంగతనాలు పెరిగే అవకాశం ఉన్నందున మండల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని నడిగూడెం ఎస్సై జి. అజయ్ కుమార్ కోరారు. రైతులు తమ పొలాల వద్ద ఉండే విద్యుత్ మోటర్లు, వైర్లు, పైపులను దొంగలు ఎత్తుకెళ్లే ప్రమాదం ఉందని, వాటిని సురక్షితంగా ఇంటి వద్ద భద్రపరుచుకోవాలని సూచించారు. అలాగే పశువుల దొంగతనాలు జరిగే ఆస్కారం ఉన్నందున పశువుల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. సెలవుల్లో పిల్లలు ఈత కోసం చెరువులు, బావులు, కాలువల వద్దకు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోకుండా తల్లిదండ్రులు నిరంతరం కనిపెట్టుకొని ఉండాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

# 100 రోజుల సంకల్పం! మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన సదస్సు



జనం న్యూస్ మే1 రావికమతం విలేఖరి గుమ్మడి వెంకటేశ్వరరావు 100 రోజుల మారకద్రవ్యాల వ్యతిరేక అవగాహన సదస్సును మండలంలో చినపాచీల గ్రామంలో గురువారం రావికమతం ఎస్ఐ రఘువర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. వికసిత్తు భారత్ జిరాంజీ శ్రామికులు, మరియు గ్రామంలో గల యువతతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఎస్సై రఘువర్మ మాట్లాడుతూ వేసవికాలం దృశ్య గ్రామాలలో, పట్టణాలలో దొంగ దొంగతనాలు, మహిళలు మరియు పిల్లల భద్రత, రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, మారకద్రవ్యాల నిర్మూలన, టోల్ ఫ్రీ నెంబర్ 1972, గురించి ప్రజలకు విపులంగా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పోక్సో చట్టం, ఎన్ డి పి ఎస్ చట్టం, న్యాయ పరిరక్షణ ప్రాధాన్యత, సోషల్ మీడియా దుర్వినియోగం, ఆన్లైన్ బెట్టింగ్, నకిలీ లోను యాప్స్, అనుమానాస్పద లింకుల నుంచి దూరంగా ఉండే విధానాల పైన చర్చించి పూర్తి సమాచారాన్ని ప్రజలకు తెలియపరచడం జరిగిందన్నారు. ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని, ఏ విషయంలోనూ ఎక్కడ ఎవరి వద్దను మోసపోకూడదని, అనుమానాస్పద పరిస్థితులు కనిపించినట్లయితే తక్షణమే పోలీసులను సంప్రదించాలని, ఆయన సూచించారు. వేసవి కాలం దృశ్య అధిక సంఖ్యలో ఇల్లలకు తాళాలు వేసుకొని విహారయాత్రలకు వెళ్లే అవకాశాలు ఉన్నందున అటువంటివారు ముందస్తుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలియపరిచారు. అటువంటి వారి ఇళ్లలో ఎక్కువగా చోరీలు, దొంగతనాలు జరిగే ప్రమాదం ఉన్నందున మందస్తుగా సమాచారాన్ని తెలియపరచిన తదుపరి వెళ్లాలన్నారు .అలాగే చిన్న పిల్లలు, టెన్త్,ఇంటర్ యువకులు విహారయాత్రలకు వెళ్లేటప్పుడు బీచ్లు, సముద్రాలు, బావులు, డ్యాములు వద్దకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# అంతక్రియలో పాల్గొన్న పట్టణ బిజెపి నాయకులు



జనం న్యూస్ 1 ఆలేరు యాదాద్రి జిల్లా మండల రిపోర్టర్ ఎండి జహంగీర్.ఆలేరు పట్టణానికి చెందిన సీనియర్ నాయకుడు మాజీ మండల అధ్యక్షుడు గంప మనోహర్ తల్లి ఉదయం స్వర్గస్తులైనరూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ అంతక్రియలో పాల్గొన్నారు జిల్లా కార్యదర్శి కమిటీ కారీకృష్ణ, కౌన్సిలర్ పాషికంటి సంపత్, పట్టణ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు సీనియర్ నాయకులు గంగేష్ మల్ రెడ్డి నరసింహారెడ్డి, తోట మల్లయ్య , తునికి దశరథ, మంత్రి భాస్కర్,మండల కార్యదర్శి బైరి మహేందర్, కళ్లెం రాజు, పేరపూ ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో సత్తాచూపిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు




జనం న్యూస్, మన్యం జిల్లా, సాలూరు, మే 1. పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణతా శాతం లోనూ, అత్యధిక మార్కులు సాధించడంలోనూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులే ముందున్నారని పది ఫలితాల వలన తేటతెల్లమైనది. సాలూరు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన నడు పూరి మౌనిక కు 600 మార్కులకు గాను 592 మార్కులు సాధించి సాలూరు పట్టణము మరియు సాలూరు మండలానికి ప్రథమ స్థానంలోనూ, మన్యం జిల్లాలో రెండవ స్థానంలో నిలిచింది. అలాగే KANM గాడివీది హై స్కూలుకు చెందిన కొల్లి నందిని 600 మార్కులు గాను 589 మార్కులు సాధించి రెండు స్థానంలో నిలిచింది. ఇలా పది ఫలితాల్లో సాలూరు పట్టణము మరియు మండలంలో 500కు పైగా మార్కులు సాధించిన వారు 250 మంది విద్యార్థుల వరకు ఉన్నారు. పది ఫలితాల్లో ఎక్కువ మార్కులు సాధించి సత్తా చూపిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నారని తేటతెల్లమైనది. పది ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు వారి ఇళ్లకు వెళ్లి స్వీట్లు తినిపించారు. ఈ సంఘటన చూసిన పిల్లల తల్లిదండ్రులు ఎంతో




# మండల విద్యాశాఖ అధికారి వై సూర్యనారాయణకు ఘనంగా వీడ్కోలు




జనం న్యూస్ ప్రతినిధి మండపేట నియోజకవర్గం అంగర వెంకట్ మే 1, మండల విద్యాశాఖ అధికారిగా వై సూర్యనారాయణ ఏప్రిల్ 30 న పదవీ విరమణ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు ఘనంగా వీడ్కోలు పలికారు. జిల్లా ఉప విద్యాశాఖ అధికారి పి. రామలక్ష్మణమూర్తి ఆధ్వర్యంలో మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులతో ఎంఈఓ వై సూర్యనారాయణకు గురువారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# గుండాల మండలం లో జిల్లా కలెక్టర్ పర్యటన దాన్యం కొనుగోలు కేంద్రం ఆకస్మిక తనిఖీ



జనం న్యూస్ గుండకు మే. 1.పి. యాదగిరి యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అనంతారం గ్రామం లోని పి ఎ సీ యస్ దాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం రోజున జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆకస్మికంగా పర్శిలించారు ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ గ్రామం నుంచి ఎన్ని లారీలదాన్యం కొనుగోలు కేంద్రానికి వస్తుంది గిన్ని బ్యాగులు సరిపడా ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు రైతులు పండించిన దాన్యాన్ని ఆయన స్వయంగా పర్శిలించారు లారీల కొరత లేకుండా చూస్తానని రైతులకు హామీ ఇచ్చారు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా దాన్యం కొనుగోలు జరుగాలని ఆయన అన్నారు అదేవిదంగా గ్రామం లో పర్యటించి కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్లలబ్ధిదారులతో మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు ఇటీవలఅకాలంగా మరణించినభూపతి ఇంటికి వెల్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు భూపతి భార్య చదువు కుంటే ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరికృష్ణ ఎం పి. డి. ఓ. చండిరాణి అధికారులు ఉన్నారు.

# జమ్మికుంట రూరల్ సీఐగా పులి వెంకట్ బాధ్యతలు



జనం న్యూస్, ఏప్రిల్ 30( కుమార్ యాదవ్, జిల్లా ఇంచార్జ్ ) జమ్మికుంట రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా గురువారం పులి వెంకట్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు పోలీస్ సిబ్బంది స్వాగతం పలికారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం సీఐ పులి వెంకట్ మాట్లాడుతూ, రూరల్ పరిధిలో శాంతి భద్రతలను కట్టుదిట్టంగా అమలు చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని, నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. స్థానిక అధికారులు, పోలీస్ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.







# (414) వా మేడే ఎర్ర జెండాలు ఎగరవేదం మెదక్ కలెక్టర్ ఆఫీస్ దగ్గర



జనం న్యూస్ 01 05 2026 టేక్మాల్ 141వ మే డే ఎర్ర జెండాలు ఎగరేద్దాం చికాగో అమరులను స్మరించు కుందాం సంఘటిత అసంఘటిత కార్మిక వర్గానికి .ఏఐటీయూసీ పెద్దపల్లి డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ. కడారి సునీల్. పిలుపు పనిగంటలు తగ్గించాలని.వెట్టి చాకిరి నుండి విముక్తి చేయాలని. బానిస బ్రతుకులు రద్దు చేయాలని. శ్రమకు తగ్గ వేతనం అమలు చేయాలని. 1886 అమెరికా చికాగో నగరంలో లక్షలాది మందితో జరిగిన విరోచిత పోరాటంలో అమెరికన్ పోలీస్ మూకల తుపాకీ తూటాలకు బలైన కార్మికులరక్తంలో ముంచి ఎత్తిన జెండా ఈ ఎర్ర జెండా ప్రపంచవ్యాప్తంగా మే ఒకటిన చికాగో అమరవీరులను స్మరించుకుంటూ ఊరువాడ గల్లి కంపెనీ కార్ఖానా ప్రతి అడ్డాలో ఎర్రజెండాలు ఎగురవేయండి సంఘటిత అసంఘటిత కార్మిక ఉద్యోగ వర్గాలకు ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ పిలుపు.



# జెడ్ పీ హెచ్ ఎస్ మేడిపల్లి నక్కర్త విద్యార్థు మార్కుల ప్రభంజనం





జనం న్యూస్ ప్రతినిధి, 30 ఏప్రిల్ 2026 రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఇంచార్జ్ : మేడిపల్లి నక్కర్త, యాచారం మండలం, రంగారెడ్డి జిల్లా పరిధిలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ( జడ్.పి.హెచ్.ఎస్ ) మెడిపల్లి నక్కర్త విద్యార్థులు ఈ సంవత్సరం జరిగిన పదో తరగతి ( ఎస్ ఎస్ సి ) పరీక్షల్లో అద్భుత ఫలితాలను సాధించి పాఠశాలకు గౌరవాన్ని తీసుకువచ్చారు. ప్రతిభ, పట్టుదల, క్రమశిక్షణతో చదివిన విద్యార్థులు అగ్రస్థానాలు సాధించి గ్రామం, మండలం గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థుల విజయాన్ని హర్షిస్తూ అభినందనలు తెలిపారు. తల్లి దండ్రులు, గ్రామ ప్రజలు కూడా విద్యార్థుల ప్రతిభను కొనియాడుతున్నారు. టాప్ ర్యాంకులు సాధించిన విద్యార్థులు 1వ ర్యాంక్: గోదాసు సుష్మ – 559/600, 2వ ర్యాంక్: ఏ. మణి చందన – , 42/600, 3వ ర్యాంక్: ఐ. కార్తిక్ – 530/600, ఇతర టాపర్స్ జాబితా గోదాసు సుష్మ – 559/600, ఏ. మణిచందన – 542/600, ఐ. కార్తిక్ – 530/600, జి. సంగీత – 528/600, ఏ. మణి సాయి – 527/600, బి. గౌతమి – 523/600, ఎస్. సమ్రీన్ – 518/600 బి. వైష్ణవి – 502/600, పాఠశాల ప్రతిష్ట మరింత పెరిగింది. ఈ ఫలితాలతో జడ్.పి.హెచ్.ఎస్ మెడిపల్లి నక్కర్త పాఠశాల విద్యా ప్రమాణాలు మరింతగా వెలుగులోకి వచ్చాయి. గ్రామీణ ప్రాంతంలో ఉన్నప్పటికీ, మంచి బోధన, విద్యార్థుల కృషి వల్ల ఇలాంటి అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయి. ఉపాధ్యాయుల కృషికి అభినందనలు విద్యార్థుల విజయానికి ప్రధాన కారణం ఉపాధ్యాయుల నిరంతర శ్రమ, మార్గదర్శకత్వం. పరీక్షల ముందు ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థులకు సహకరించారు. తల్లిదండ్రుల ఆనందం తమ పిల్లలు మంచి మార్కులు సాధించడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. "కష్టపడితే ఫలితం తప్పకుండా వస్తుంది" అని ఈ విద్యార్థులు మరోసారి నిరూపించారు. హృదయపూర్వక శుభాకాంక్షలు ఈ సందర్భంగా అన్ని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ... వారికి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షిస్తున్నాము.

# పదవ తరగతి ఫలితాల్లో విజయ దుందుభి మ్రోగించిన జేమ్స్ పాఠశాల విద్యార్థులు.

🏆 అత్యధిక మార్కులు సాధించిన మా విద్యార్థులు:

🥇 Samreen SK – 584/600
🥈 Sindhuja K – 578/600
🥉 Nikitha G – 575/600

జనం న్యూస్ ఏప్రిల్ 30 జనం న్యూస్ ప్రతినిధి నంద్రు సుందర్ రావు. గురువారం రోజు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో జేమ్స్ పాఠశాల విద్యార్థుల విద్యార్థులు నందిగామ మండలంలోని అత్యధిక మార్కులు సాధించి జిల్లా ర్యాంకులు సాధించడం జరిగింది. జేమ్స్ పాఠశాల నుండి 24 మంది విద్యార్థులు పరీక్ష హాజరుకాగా 24 మంది విద్యార్థులు పాస్ అయ్యే 100% ఫలితాలను సాధించడం జరిగింది. జేమ్స్ పాఠశాల తరపున ఎస్.కె సంథింగ్ 600 మార్కులకు గాను 584 సాధించి జిల్లా ర్యాంకులు సాధించారు మా పాఠశాలలో ప్రథమ స్థానాన్ని సాధించిన మా విద్యార్థి సమ్రీన్. కే సింధు 600 మార్కులకు గాను 578 మార్కులు సాధించి ద్వితీయ స్థానాన్ని సాధించారు అదేవిధంగా జీ నికిత 600 మార్కులకు గాను 575 మార్కులు సాధించి తృతీయ స్థానాన్ని సాధించారు మా పాఠశాలలో 500 మార్కులు సాధించిన విద్యార్థులు 70% విద్యార్థులు ఆ మార్కులు సాధించారు ముఖ్యంగా మాతృభాష విభాగంలో 100 మార్కులకు 100 మార్కులు సాధించి నందుకు పాఠశాల తరపున ఆ విద్యార్థిని ని మాతృభాష ఉపాధ్యాయుడు నంద్రు సుందర్ రావు ప్రత్యేకంగా అభినందించారు ఈ విధంగా అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులు అందర్నీ పాఠశాల ప్రిన్సిపాల్ మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు బోధ నేతర సిబ్బంది అందరూ అభినందించారు.










## నరసింహస్వామి జయంతి వేడుకలు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు ,



జనం న్యూస్ మధిర ఏప్రిల్ 30, దోర్నాల కృష్ణ దెందుకూరులో నేడు శ్రీ ప్రసన్న లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం నందు నృసింహ స్వామి వారి జయంతి కళ్యాణం వైభవంగా జరిగింది సాధారణంగా బ్రహ్మోత్స వాల సమయంలో లేదా నరసింహ జయంతి నాడు లక్ష్మీదేవి, నరసింహ స్వామిల కళ్యాణోత్సవం నిర్వహి స్తారు. ప్రజలు మహిళలు భక్తిశ్రద్ధలతోస్వామి వారి వేడుకలు తిలకించారు. గ్రామపెద్దలు ఆలయ చైర్మన్ స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలతో ఈ దివ్యమైన కార్యక్రమం జరిపించారు తదుపరి భక్తులు ప్రజలు మహాన్నదానం స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మరియు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సర్కారు పిల్లలు. చదువుల మల్లెలు.ప్రైవేటు బడులతో పోటీపడిన పదవ తరగతి మధిర మండల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు..




జనం న్యూస్ మధిర ఏప్రిల్ 30, దోర్నాల కృష్ణ సర్కారు బడిలో చదివే పిల్లలు అంటే సహజంగా చిన్నచూపు ఉంటుంది.. ఆశించిన ఫలితాలు సాధించలేరనే అపోహ ఉంటుంది.. కానీ ఆ అనుమానాలను పటాపంచలు చేస్తూ.. విజయమే లక్ష్యంగా సాధన చేసిన మధిర మండల పరిధిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 91% ఫలితాలను సాధించి భేష్ అనిపించారు. ఎక్కువ మంది విద్యార్థులు 500 కు పైగా మార్పులు సాధించి ఘనతను సాధించడం మరో విశేషం. మండలంలో పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 91 శాతం ఫలితాలను సాధించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు వ్యక్తం చేశారు. ఇందుకోసం కృషి చేసిన ఉపాధ్యాయులను, విద్యార్థులను ఆయన అభినందించారు.మార్కులలోనూ పోటీయే..సాధారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో అత్తెసరు మార్కులతో గట్టెక్కే విద్యార్థులు ఎక్కువగా ఉంటారని అపోహకు కూడా ఈసారి విద్యార్థులు తెరదించారు. ఎక్కువ మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి ప్రైవేటు పాఠశాలలకు గట్టి పోటీ ఇచ్చారు. మధిర మండల పరిధిలోని మర్లపాడు హై స్కూల్ విద్యార్థిని నారెడ్ల లక్ష్మి తిరుష రెడ్డి అత్యధికంగా 573 /600 మార్కులు సాధించి మండలంలోని అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలగా మొదటి స్థానాన్ని సంపాదించుకోగలిగింది. ప్రైవేటు పాఠశాల తరహాలో సదుపాయాలు, సౌకర్యాలు లేకపోయినప్పటికీ ఉన్న వనరులను ఉపయోగించుకొని చక్కగా చదివి మంచి ఫలితాలు సాధించి అందరి అభినందనలను అందుకుంటున్నారు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు.


## విద్యార్థులు, గ్రామ ప్రజల భద్రతపై ప్రశ్నలు_ _ _ కేశవ మెమోరియల్ కాలేజ్ యాజమాన్యం నిర్లక్ష్యం ?



జనం న్యూస్ ప్రతినిధి, 30 ఏప్రిల్ 2026 రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఇంచార్జ్ : కొంగరకాలన్ 54 వ డివిజన్, చింతపల్లి గూడ గ్రామాని పరిశుభ్రంగా ఉంచడంలో అందరూ భాగస్వాములు కావాలి డా ఉక్కుల అశోక్ (కంటెస్టెడ్ ఎమ్మెల్యే , ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ) ఎన్నో సార్లు విన్న వించుకున్నా పట్టించుకోని కళాశాల యాజమాన్యం మరియు మున్సిపాలిటీ అధికారులు చింతపల్లి గూడ గ్రామము పరిధిలోని ప్రగతి వెంచర్ లో ఉన్న కేశవ మెమోరియల్ కాలేజ్ వారు తమ కళాశాల నుంచి తెచ్చిన చెత్త చెదారం వేయడముతో పాటు చెత్తను కాల్చి వేసి వాటి నుండి బయటకు వచ్చే పొగ వలన దోమలు వ్యాప్తి చెంది దోమల బెడద ఎక్కువగా ఉంది మరియు దోమల వల్ల కలిగే వ్యాధులు కూడా చాలా ఎక్కువగా ఉన్నాయి మరియు ఈ దోమలు తరచుగా మలేరియా మరియు డెంగీ వంటి వ్యాధులకు ప్రజలు గురవుతు న్నారూ కేశవ మెమోరియల్ కాలేజ్ నుండి బయటకు తెచ్చే తడి చెత్త మరియు పొడి చెత్త మరియు ఇతర వ్యర్థాలు మరియు ఇతర రసాయనాలు మరియు ప్లాస్టిక్ వస్తువులను ఉపయోగించడం వలన దోమల వ్యాప్తి ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఈ ప్రాంతాలలో దోమల బెడద అధికంగా ఉంది కాబట్టి విద్యార్థులకు మరియు గ్రామ ప్రజలకు హాని కలిగించే విధముగా కేశవ మెమోరియల్ కాలేజ్ యాజమాన్యం వ్యవరిస్తుంది ఈ విషయం గురించి మున్సిపాలిటీ అధికారులు మరియు ఇతర సిబ్బంది కూడా చాలా సార్లు పిర్యాదు చేయడం జరిగింది, మరియు కేశవ మెమోరియల్ కాలేజ్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేయడం జరిగింది మరియు ఈ సమస్యలపై అధికారుల నిర్లక్ష్యము వ్యహరిస్తున్నా అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ విషయం పై జిల్లా అధికారులకు మరియు జిహెచ్ఎంసి అధికారులకు కంప్లైంట్ చేయడం జరుగుతుంది ఈ సమస్య పరిష్కారం కోసం ఈ రోజు ఉదయం నుండి విద్యార్థులకు మరియు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది మరియు ఈ ఇబ్బందులు లేకుండా పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక కార్యాచరణ తో తడి పొడి చెత్త సేకరణ కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిలని జిల్లా అధికారులను కోరుతూ మాట్లాడుతున్న డా,ఉక్కుల అశోక్, ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు జోగు శేఖర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జోగు నర్సింహ, నాయకులు శేరి రమేష్, ఉడతల రవి గౌడ్, జోగు జంగయ్య మరియు గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వం లక్ష్యం....ఎమ్మెల్యే వేగుళ్ళ..



జనం న్యూస్ ప్రతినిధి మండపేట నియోజకవర్గం అంగర వెంకట్ మే 1 అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. రాయవరం మండలం, పసలపూడి గ్రామంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వర రావు పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.22.00 లక్షలు, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ.40.00 లక్షలతో గ్రామంలో నిర్మించిన సి.సి.రోడ్లు, డ్రైన్లు ను ప్రారంభించారు. అదేవిధంగా సొసైటి వద్ద, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి గుడి వీధిలో ఏర్పాటుచేసిన కొత్త ట్రాన్స్ ఫార్మర్స్ ను ప్రారంభించారు. అనంతరం రూ.36.00 లక్షలతో విలేజ్ హెల్త్ క్లీనిక్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, రామచంద్రా పురం డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు నల్లమిల్లి సత్యనారాయణరెడ్డి, సత్తి వెంకట కృష్ణారెడ్డి, మల్లిడి సూర్రెడ్డి, నల్లమిల్లి సతీష్ రెడ్డి, నల్లమిల్లి వెంకన్నబాబు, కొవ్వూరి వేణుగోపాల్ రెడ్డి, అనుసూరి శ్రీనివాసరావు, పడాల సత్యనారాయణ రెడ్డి, బుంగ పెద్ద, కొల్లి చంటిబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి మూడు స్టడీ ప్రాజెక్టులు ఎంపిక



జనం న్యూస్/ గంభీరావుపేట 30 ఏప్రిల్, రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సీసీఈ వారి ఆదేశానుసారంగా జిజ్ఞాస స్టూడెంట్ ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపికైనాయి. ఇంగ్లీష్ ,కెమిస్ట్రీ, మరియు బోటనీ సబ్జెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపికైనందుకు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీమతి.వి. విజయలక్ష్మి విద్యార్థులను అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ మూడు సబ్జెక్టులో ఎంపికైన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో పోటీపడి ప్రథమ, ద్వితీయ, మరియు తృతీయ బహుమతులను అందుకోవటం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఇటి కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్.ఎం. ప్రభాకర్,ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్. వై.ఆంజనేయులు, ఎన్ ఎస్ ఎస్ పి ఓ పాక ధర్మపురి, టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్. జె.శ్రావణ్ కుమార్, స్కాలర్షిప్ కోఆర్డినేటర్ డాక్టర్. ఎన్ ఆదివిష్ణు, డాక్టర్.కె.వి. బిక్షమయ్య, మనోహర్,శ్రీనివాస్ కృష్ణ ప్రసాద్ మహేష్, భార్గవి, దీపిక, తదితర అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## నూరేళ్ళ పండగగా మొడియం వారి పెళ్లి సందడి



జనం న్యూస్/మే 1/పోలవరం నియోజకవర్గం /రిపోర్టర్ : సోమరాజు నడపాల, ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం దాట్లవారిగూడెం గ్రామంలో మొడియం వారి పెళ్లి జరిగింది. ఈ సందర్భంగా జాతీయ మానవ హక్కుల క్రైమ్ నియంత్రణ విభాగ చైర్మన్ నడపాల సోమరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా సోమరాజు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలు సంస్కృతి సాంప్రదాయాలతో చేసుకుంటారని, ఆ ప్రాంతంలో వీరు పాల్గొన్నారని అన్నారు. ఏజెన్సీలో పెళ్లిళ్లు ఆనవాయితీగా జరుపుకోవాలని, పెళ్లిళ్ల సందర్భంగా ఆదివాసీలు ఆడ, మగ కలిసి నృత్యాలు చేస్తూ పెళ్లిలో సందడి చేసుకుంటారన్నారు. ఆదివాసీ ప్రాంతాలలో పెళ్లిళ్లు చాలా ముచ్చటగా ఉంటాయని అన్నారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మాజీ ఎమ్మెల్యేలు తెల్లం బాలరాజు, మొడియం శ్రీనివాసరావు,తెలంగాణ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు,హెల్త్ డిపార్ట్మెంట్ నుండి ఆదివాసి మెడికల్ & హెల్త్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సున్నం శ్రీరాముల దొర, కోరం ప్రసాద్,రెవిన్యూ డిపార్ట్మెంట్ తదితర శాఖల అధికారులు హాజరయ్యారు.

## సుధాకర్ కుటుంబాన్ని పరామర్శించిన ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు



జనం న్యూస్/మే 1/పోలవరం నియోజకవర్గం /రిపోర్టర్ : సోమరాజు నడపాల వేలేరుపాడు మండలం వేలేరుపాడు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ లీడర్ కురిమెళ్ళ సుధాకర్ ఇటీవల మరణించినారు.నేడు వారి స్వగ్రామానికి వెళ్లి చిత్రపటానికి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ &ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు. వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు అమరావరపు అశోక్, కరటూరి రాధాకృష్ణ, శాఖమూరి సంజీవులు, కోటిపల్లి ముత్యాలరావు, చాపర్ల శ్రీను,కొమ్మన వెంకటేశ్వరరావు, కట్ట రాంబాబు,ఎం.డి సలీమ్,అమరావరపు వెంకన్న, పసుపులేటి లక్షమయ్య, పద్దం రమేష్, బిరం అంజి,చిట్టిపోతుల పోసి తదితరులు పాల్గొన్నారు.

# పాడేరులో రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్తేదీ 1-5-2026 నుండి 05-05-2026 వరకు రుసుముతో పేర్లను నమోదు చేసుకోవాలి



జనం న్యూస్ మే 1( కొయ్యూరు రిపోర్టర్ కృష్ణ) అల్లూరి జిల్లా పాడేరులో మే 17,18,19తేదీల్లో అత్యంత వైభవంగా జరిగే శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలను పురస్కరించుకుని,08-05-2 026నుండి 11-05-2 026వరకు రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు కృష్ణ, మహేష్, కోటి, కేశవ,రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు.టీడీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఉత్సవ కమిటీ అధ్యక్షురాలు గిడ్డి ఈశ్వరి ఆదేశాల మేరకు, ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ క్రీడా పోటీలు జరగనున్నాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనాలని వారు కోరారు.ఈ టోర్నమెంట్‌లో పాల్గొనదలచిన జట్లు తేదీ 01-05-2026 నుండి 05-05-2026వరకు ప్రవేశ రుసుము రూ.1500 చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలి.ఆసక్తి గల క్రీడాకారులు ఇతర వివరాల కోసం ఈ క్రింది నంబర్లను సంప్రదించగలరు.కృష్ణ 7816096932,మహేష్ 93908 24178,కోటి 94936 54263 మోదకొండమ్మ ఉత్సవాల సందర్భంగా నిర్వహించే ఈ భారీ క్రీడా వేడుకను విజయవంతం చేయాలని ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు మహేష్ కార్యదర్శి కృష్ణారావు ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

# మే డే విజయవంతం చేయాలి ఇవాళ




జనం న్యూస్ టేక్మాల్ 01 05 2026, మరో ప్రపంచం వైపు అడుగులు.. మహాకవి శ్రీశ్రీకి అక్షర నివాళి!

తెలుగు సాహితీ గగనంలో విప్లవ కేతనం ఎగురవేసిన మహాకవి, అభ్యుదయ యుగకర్త శ్రీశ్రీ (శ్రీరంగం శ్రీనివాసరావు) 116వ జయంతిని నేడు జిల్లావ్యాప్తంగా సాహితీప్రియులు, కార్మిక సంఘాలు ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన సాహిత్యం సమాజంపై చూపిన ప్రభావాన్ని స్మరించుకుంటూ పలువురు ప్రముఖులు ఆయనకు నివాళులర్పించారు. తెలుగు సాహిత్యాన్ని 'శ్రీశ్రీకి పూర్వం - శ్రీశ్రీకి తదనంతరం' అని విభజించాల్సి రావడం ఆయన సృజించిన అక్షర ప్రభంజనానికి నిదర్శనం. నేడు ఆ మహాకవి 116వ జయంతి. అక్షరానికి అగ్ని సంస్కారం చేసిన విప్లవ యోధుడు, సామాన్యుడి ఆర్తనాదాన్ని కావ్య వస్తువుగా మార్చిన యుగకర్త శ్రీశ్రీని స్మరించుకోవడం అంటే.. మారుతున్న కాలంలో మసకబారుతున్న సామాజిక స్పృహను మళ్ళీ వెలిగించుకోవడమే.సాహిత్యం అంటే కేవలం రాజాస్థానాల పొగడ్తలు, శృంగార వర్ణనలు మాత్రమే అనుకుంటున్న రోజుల్లో.. "కాదేదీ కవితకనర్హం" అని చాటిచెప్పిన ధీశాలి ఆయన. కుక్కపిల్ల, అగ్గిపుల్ల, సబ్బు బిళ్ళ.. వేటినైనా కవితా వస్తువుగా మార్చి, వాటి వెనుక ఉన్న శ్రమను, వేదనను ప్రపంచానికి పరిచయం చేశారు. 'మహాప్రస్థానం' కేవలం ఒక పుస్తకం కాదు; అది దోపిడీకి గురవుతున్న ప్రతి గుండె నుంచి వెలువడిన నిరసన గళం.ఛందస్సుల సంకెళ్లను తెంచి, వాడుక భాషలో కవిత్వం రాసి, అక్షరాన్ని ప్రజల ముంగిటకు తెచ్చారు. "నేనొక దుర్గం, నాదొక స్వర్గం" అని ఆయన అన్నప్పుడు, అది అహంకారం కాదు, ఒక కవికి తన కలంపై ఉన్న అచంచలమైన ఆత్మవిశ్వాసం. సినిమా పాటల్లో సైతం విప్లవ భావాలను చొప్పించి, "తెలుగు వీర లేవరా" అంటూ నిద్రపోతున్న జాతిని మేల్కొల్పిన ఘనత ఆయనది.నేడు సమాజం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. అసమానతలు, అశాంతి రాజ్యమేలుతున్న తరుణంలో శ్రీశ్రీ కవిత్వం ఒక దిక్సూచిలా పనిచేస్తుంది. "వ్యక్తికి బహువచనం శక్తి" అని ఆయన ఇచ్చిన పిలుపు, ఐక్యమత్యంతో సాధించలేనిది ఏదీ లేదని నేటి తరానికి గుర్తు చేస్తూనే ఉంటుంది.శ్రీశ్రీ భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన రాసిన ప్రతి అక్షరం ఒక అగ్నికణమై నిరంతరం ప్రజ్వలిస్తూనే ఉంటుంది. అభ్యుదయ పథంలో నడవాలనుకునే ప్రతి ఒక్కరికీ శ్రీశ్రీ ఒక నిరంతర స్ఫూర్తి ప్రదాత. తెలుగు సాహితీ గగనంలో విప్లవ కేతనం ఎగురవేసిన మహాకవి, అభ్యుదయ యుగకర్త శ్రీశ్రీ (శ్రీరంగం శ్రీనివాసరావు) 116వ జయంతిని నేడు జిల్లావ్యాప్తంగా సాహితీప్రియులు, కార్మిక సంఘాలు ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన సాహిత్యం సమాజంపై చూపిన ప్రభావాన్ని స్మరించుకుంటూ పలువురు ప్రముఖులు ఆయనకు నివాళుల ర్పించారు. సాహిత్యం అంటే కేవలం రాచరికపు వైభోగాలు, శృంగార వర్ణనలు మాత్రమే కాదని.. సామాన్యుడి ఆకలి, కష్టజీవి చెమట చుక్క కూడా కవిత్వానికి వస్తువులేనని నిరూపించిన యుగకర్త శ్రీశ్రీ. ఆయన రచించిన 'మహాప్రస్థానం' తెలుగు కవిత్వ చరిత్రలో ఒక మైలురాయి. సమాజంలోని అసమానతలపై ఆయన సంధించిన అక్షర అస్త్రాలు నేటికీ ప్రజల్లో చైతన్యాన్ని రగిలిస్తూనే ఉన్నాయి.కేవలం గ్రంథాలకే పరిమితం కాకుండా, వెండితెరపై కూడా తనదైన ముద్ర వేశారు శ్రీశ్రీ. విప్లవ గీతాల నుంచి మనసును హత్తుకునే భావుకత వరకు ఆయన కలం పలికించని భావం లేదు. "తెలుగు వీర లేరా..", "ఆకశం నీ హద్దురా.." వంటి ఎన్నో స్ఫూర్తిదాయక గీతాలు నేటికీ అజరామరంగా నిలిచిపోయాయి.




# పాలెం ఆప్తాలమిక్ అధికారి వి. వెంకటస్వామికి పదవి విరమణ ధ్రువ పత్రం అందజేత ...

★మెడికల్ ఆఫీసర్ ప్రియాంక.




జనం న్యూస్ మే 01 ప్రతినిది ఎండీ జహంగీర్, బిజినపల్లి మండల పరిధిలోని పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పదవి విరమణ పొందిన ఆప్తాలమిక్ అధికారి వీరమల్ల వెంకటస్వామి గారికి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.ప్రియాంక రిటైర్మెంట్ ధ్రువ పత్రాన్ని గురువారం నాడు అందజేశారు.గత 38 సంవత్సరాలుగా కంటి విభాగంలో చేసిన సేవలను పలువురు కొనియాడారు.వీరమల్ల వెంకటస్వామి మొదటగా వీపనగండ్లలో ఉద్యోగం పొంది,చివరగాపాలెం లో పదవి విరమణ పొందడం విశేషమని అన్నారు. ఆయనను శాలువలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.శేష జీవితం ఆరోగ్యంగా, ఐశ్వర్యంగా, కుటుంబ పరివార సమేతంగా జీవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఈ. సత్యలక్ష్మి,పారామెడికల్ అధికారి వెంకటయ్య,హెడ్ నర్స్ ఎలీషా,ఆరోగ్య పర్యవేక్షకులు కే.సుజాత,సిబ్బంది వెంకటేష్,మధు,చందు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట తండాలో హెల్త్ క్యాంపు



జనం న్యూస్ మే 01 ప్రతినిధి జహంగీర్, నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం కల్వకుంట తండా సర్పంచ్ సరోజమాన్య నాయక్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో టీబి ఊపిరితిత్తులకు సంబంధించిన గుండె పరీక్షలు నిర్వహించడం జరిగింది . ఇటీ కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శి మెడికల్ సిబ్బంది డాక్టర్లు గ్రామస్తులు గిరిజన తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో బాలికలదే పైచేయి..



జనం న్యూస్ 30 ఏప్రియల్ 2026 బండి ఆత్మకూరు మండలం శ్రీశైలం నియోజకవర్గం నంద్యాల జిల్లా : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పరీక్ష ఫలితాలు గురువారం నాడు విడుదలయ్యాయి. ఈ సందర్భంగా మండల విద్యాధికారులు యశోద, మోహన్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో బాలికలే పై చేయి సాధించారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో మండల టాపర్ గా ఏపీ మోడల్ స్కూల్ దాసరి త్రివేణి 583/600 ఈర్నపాడు హై స్కూల్ ఏ. సమీర్ 582/600 మార్కులు సాధించారని తెలియజేశారు.. ఈ సందర్భంగా మండల విద్యాధికారులు యశోద, మోహన్ రెడ్డి,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ అబ్దుల్ రఫీ, ఆదర్శ పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ ఆకుమల్ల రమేష్ యాదవ్ దాసరి త్రివేణి విద్యార్థినికి అభినందనలు తెలిపారు..



# మంచి పనులు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

★పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు శ్రీగాథ లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం ★కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు



జనం న్యూస్ ఏప్రిల్ 30 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ గాధ గ్రామంలో నూతన గృహప్రవేశం చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చేయడం జరిగిందని, ప్రభుత్వం చేస్తున్న పనులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు.మెచ్చే మంచి పనులు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు అన్నారు, తేదీ 30 4 2026 గురువారం రోజున శ్రీవాద గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాన్ని పర్ష హన్మాండ్లు ప్రారంభించారు, ఈ సందర్భంగా పర్ష హన్మాండ్లు మాట్లాడుతూ

పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతున్నాయని, అర్హులకే ప్రభుత్వ పథకాలు అందుతాయని పైరవీలకు ఎలాంటి ఆస్కారం లేదని పర్ష హన్మాండ్లు అన్నారు, సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సహకారం అవుతుందని అందుకు నిదర్శనమే అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం అని పర్ష హన్మాండ్లు అన్నారు, రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇల్లు మొదటి విడతల మంజూరు అయినాయని ప్రత్యేకంగా కొన్ని మంజూరు అవుతున్నాయని, రెండో విడతలో మరో నాలుగు లక్షల ఇండ్లు మంజూరు కాబోతున్నాయని పర్ష హన్మాండ్లు అన్నారు, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం ,200 యూనిట్ల లోపు వరకు ఉచిత కరెంటు బిల్లు, తెల్ల రేషన్ కార్డుల మంజూరు, రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని ఇక మిగిలింది కొత్త పెన్షన్స్ అని అవి కూడా లక్ష మందికి కొత్త పెన్షన్స్ మంజూరు కానున్నట్లు పర్ష హన్మాండ్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు సుద్దాల అనిత గణేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బందెల రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు వేముల శ్రీనివాస్ గౌడ్, నాయకులు పర్ష శ్రీనివాస్, గౌరినేని శ్రావణ్ రావు,వేముల యాద గౌడ్, కత్తుల బాబు, పర్ష నరసింహులు, సుద్దాల గణేష్, సుద్దాల అనిత, సుద్దాల బుచ్చమ్మ, సుద్దాల మల్లేశం, సుద్దాల అజయ్, సుద్దాల రాము తదితరులు పాల్గొన్నారు.



# 961 మార్కులతో మెరిసిన షైనీ... మల్లారెడ్డి పల్లికి గర్వకారణం

**★జమ్మికుంట సీఐ, ఎస్ఐ చేత ఘన సన్మానం – తండ్రి సాయిలు ఆనందం వెల్లివిరిసింది**



జనం న్యూస్, ఏప్రిల్ 30 (కుమార్ యాదవ్, జిల్లా ఇంచార్జ్): కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కర్రే షైనీ తన ప్రతిభతో అందరి ప్రశంసలు అందుకుంది. ఇంటర్ బైపీసీ విభాగంలో 961 మార్కులు సాధించి మెరిసింది. ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్, ఎస్ఐ సతీష్ ఆమెను ఘనంగా సన్మానించారు. శాలువాతో గౌరవించి అభినందనలు తెలుపుతూ, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కృషి, పట్టుదల ఉంటే విద్యార్థులు గొప్ప విజయాలు సాధించగలరని పేర్కొన్నారు.షైనీ విజయం ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని వారు తెలిపారు. కుమార్తె విజయంపై తండ్రి సాయిలు ఆనందం వ్యక్తం చేస్తూ, ఆమె కృషి ఫలించిందని గర్వంగా తెలిపారు.ఈ విజయంతో మల్లారెడ్డిపల్లి గ్రామం గర్వపడుతోంది. షైనీ సాధించిన ఫలితం గ్రామానికి గౌరవం తెచ్చింది.



# గోరంట్ల బాయ్స్ హై స్కూల్ లో 70 శాతం ఉత్తీర్ణత

**★577 మార్కులతో దేవాంగం కర్ణ సోమ శేఖర్ పాఠశాలలో ప్రథమ స్థానం ★500 కు పైగా మార్కులు సాధించిన 12 మంది విద్యార్థులు ప్రతిభ చాటారు**



జనం న్యూస్ ఏప్రిల్ 30 (గోరంట్ల మండల ప్రతినిధి ఫక్రోద్దీన్) గురువారం వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో గోరంట్ల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాల నుండి మొత్తం 64 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై, 70 శాతం ఉత్తీర్ణత శాతం నమోదు చేసినట్లు ప్రధానోపాధ్యాయులు బి. ఈశ్వర్ ప్రసాద్ తెలిపారు. అలాగే పాఠశాలలో 500కు పైగా మార్కులు సాధించిన 12 మంది విద్యార్థులు ప్రత్యేక ప్రతిభ కనబరిచారు. వీరిలో దేవాంగం కర్ణ సోమశేఖర్ 577 మార్కులతో మొదటి స్థానంలో నిలిచాడు. ఉమేష్ 538 మార్కులతో రెండో స్థానం, నవసాయి 534 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు. 500కు పైగా మార్కులు సాధించిన ఇతర విద్యార్థుల్లో బాబాజాన్, ఇమ్రాన్ ఫర్హత్, వికాస్, వరుణ్ కుమార్, శశాంక్, శివమణి, భువన్ రాజ్, నందన కిశోర్, సాయి చరణ్ ఉన్నారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు,బి. ఈశ్వర్ ప్రసాద్ ఉపాధ్యాయ బృందం అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# కూడేరు రైతుల భూములు రీ సర్వే మే 4 నుండి..

**★రీసర్వేసిబ్బందికిసహకరించండి రైతులకు సూచన.. ★ఆర్డిఓ కేశవ నాయుడు, డిప్యూటీ ఇన్చార్జి తహసిల్దార్ ఉదయ భాస్కర్, రీ సర్వే డి టి ప్రసాద్...**



జనం న్యూస్, కూడేరు ఏప్రిల్ 30, రిపోర్టర్ ముంగ ప్రదీప్ స్థానిక మండల కేంద్రంలోని కూడేరు, కడదరగుంట గ్రామలు యందు కూడేరు రెవెన్యూ గ్రామాన్నికి సంబంధించి రైతులు భూములు రీ సర్వే మే నెల 4వ తేదీ నుండి మొదలు పెట్టడం జరుగుతుందని. గురువారం కూడేరు సచివాలయం నందు రైతులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశమునకు ఆర్డిఓ కేశవ నాయుడు, డిప్యూటీ తాసిల్దార్ ఉదయ భాస్కర్, రీసర్వే డిటి ప్రసాద్, మండల సర్వే రు,అయిషా, వీఆర్వో ఎర్రమ్మ, గ్రామ సర్వే సుజాత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ,మే 4 తారీఖున నుండీ కూడేరు గ్రామం నందు రైతులు భూములు రీ సర్వే జరుగుతుందిని.కావున రైతులు అందరు మీ భూములు కొలతల నిమిత్తం 2రోజులు ముందే మీకు నోటీసులు ద్వార తెలియజేస్తామని, రీసెర్వికి సంబంధించి ఒక గ్రూప్ నందు కూడా పోస్ట్ చేస్తాము అని సూచించారు. రైతులుతప్పక హాజరై మీ భు హద్దులు గ్రామ సర్వే టీమ్ కు చూపించాలి, అలానే మీరు మీ భూమికి సంభందించి గ్రామ సర్వే టీమ్ కు కచ్చితంగా ఈ క్రింది డాక్యుమెంట్స్ ఇవ్వవలెను

1,పట్టాదారు పాసుపుస్తకాలు నకలూ, 2,అసైన్మెంట్ డి పట్టా నకలు,3,భూమికి సంభందించి ఏవైనా రిజిస్టర్ డాక్యుమెంట్స్ నకులు,4, రైతు ఫోటోలు,5,ఆధార్కార్డు6,ఫోన్ నెంబర్. 7,కులం వివరాలు. 8,ఒకవేళ మీ భూమి చుక్కలు భూమీ ఐ ఉండి గతంలో ఎన్ ఓ సి వచ్చి ఉంటే వాటి నకలు, ఎన్ ఓ సి రాకుంటే ఆర్ హెచ్ కాపీ, ఈసీ 1956 నుండీ 2025,రిజిస్టర్ డాక్యుమెంట్స్ నకలు కచ్చితంగా ఈ సర్వే అధికారులకు అందజేయాలిని రీసర్వే కు వచ్చే సిబ్బందికి రైతులందరూ సహకరించవలెనని. రీ సర్వే డిటి దుబ్బర ప్రసాద్ రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో కూడేరు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు. వైయస్సార్ పార్టీ నాయకులు. కడదరకుంట, తలపూరు గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.. రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఆర్డిఓ కేశవ నాయుడు.2. రీ సర్వే పై ర్యాలీ



# జిల్లా టాప్-9లో స్థానం దక్కించుకున్న గోరంట్ల గర్ల్స్ హై స్కూల్ విద్యార్థిని హర్షిత



జనం న్యూస్, ఏప్రిల్ 30 (గోరంట్ల మండల ప్రతినిధి ఫక్రోద్దీన్): పదో తరగతి పరీక్ష ఫలితాలలో గోరంట్ల మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. మండలంలోని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలలో టాపర్‌గా నిలిచిన పాఠశాల విద్యార్థిని ఎం. హర్షిత 600 మార్కులకు గాను 590 మార్కులు సాధించి సత్తా చాటింది. అంతేకాకుండా శ్రీ సత్య సాయి జిల్లా స్థాయిలో 9వ ర్యాంక్ సాధించి పాఠశాలకు కీర్తి తీసుకొచ్చింది. అదేవిధంగా పాఠశాలలో రెండో స్థానం ఎం. భాగ్యశ్రీ 583 మార్కులతో, మూడో స్థానంలో అర్షియా 581 మార్కులతో, హరిని నంద 581 మార్కులతో నిలిచారు. జిల్లా స్థాయిలో విద్యార్థిని ర్యాంక్ సాధించడం పాఠశాలకు గర్వకారణమని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను స్థానికులు అభినందించారు.



# ఒకే రోజు_ _ _ తల్లిఇంటర్, కొడుకు10వ తరగతి..పాస్.



జనంన్యూస్ ఏప్రిల్ 30, (గోరంట్ల మండల ప్రతినిధి ఫక్రోద్దీన్) గోరంట్ల పట్టణంలోని చౌడేశ్వరి కాలనీ ప్రాంతానికి చెందిన తల్లి శ్వేత గురువారం వెలువడిన ఇంటర్ ఓపెన్ ఫలితాలలో ఉత్తీర్ణత సాధించగా అదే రోజు వెలువడిన పదవ తరగతి ఫలితాలలో తన కొడుకు జ్ఞానేశ్వర్ 515 మార్కులు సాధించి ఉతీర్ణత సాధించిన సంఘటన చోటుచేసుకుంది. ఒకేరోజు వెలువడిన ఫలితాలలో తల్లి కొడుకు మంచి మార్కులతో పాస్ కావడం తో పలువురు అభినందించారు.

# బిజినపల్లిలో పదో తరగతి టాపర్లకు ఘన సత్కారం

**★సన్మాన కార్యక్రమంలో తాసిల్దార్ ఎండీ మునీరుద్దీన్ ఎంఈవో టి తిరుపతయ్య**



జనం న్యూస్ మే 01 ప్రతినిధి ఎండి జహంగీర్ నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల కేంద్రంలో మండల విద్యా వనరుల కేంద్రం బిజినపల్లి వేదికగా నిన్న వెలువడిన పదో తరగతి పరీక్ష ఫలితాల సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను నేడు ఘనంగా సత్కరించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బిజినపల్లి తహసీల్దార్ ఎండీ మునురుద్దీన్ శాలువాలతో సన్మానించారు. అదేవిధంగా ప్రైవేట్ విద్యాసంస్థలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులను మండల విద్యాధికారి టి. తిరుపతయ్య శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మునిరోద్దీన్ మాట్లాడుతూ, విద్యార్థులు ఇప్పటి విజయాన్ని కొనసాగిస్తూ భవిష్యత్తులో కూడా ఉన్నత లక్ష్యాలు సాధించాలని, మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు, సమాజానికి సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రధానోపాధ్యాయులు, మండల విద్యా వనరుల కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



# పాఠశాలల జిల్లా టాపర్స్..., జైనూర్ ఆశ్రమ బాలికల పాఠశాల విధ్యార్థులకు అభినంధలు తెలియజేసి శాలువాలతో శాన్మనం.ఎమ్మెల్యే కోవ లక్ష్మి.




జనం న్యూస్ 30ఎప్రిల్. కొమురం భీమ్ జిల్లా. జిల్లా స్టాఫ్ఫర్. కె ఏలియా. ఆసిపాబాదు :-ఇటివల్ల 10 వతరగతి పలితాలలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ బాలికల పాఠశాల విధ్యార్థులు గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల జైనూర్ విధ్యార్థులు 10 వరగతిలో అత్యధిక మార్కులు సాధించి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో అన్నింటిలోను జైనూర్ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల విధ్యార్థులు కుమ్రం భీం జిల్లా టాపర్ లుగా నిలవడం అభినందనీయమని ఆసిపాబాదు శాసన సభ్యురాలు కోవ లక్ష్మి ,ఆసిపాబాదు మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్ లు అన్నారు.గురువారం ఆమె నివాసంలో టాపర్ విధ్యార్థుల తల్లిదండ్రులను, డిటిడివో రామదేవి, జైనూర్ ఆశ్రమ పాఠశాల ప్రాధానోపాధ్యాయురాలు ఆత్రం పార్వతి తో కలిసి విధ్యార్థులను శాలవాలతో సన్మానించి అభినంధనలు తెలియజేశారు, ప్రణాళిక బద్దంగా విధ్యార్థులకు నాణ్యమైన విధ్యా అందించి విధ్యార్థులను టాపర్ లుగా నిలపడం పట్ల డిటిడివో, ప్రధానోపాధ్యాయురాలు, పాఠశాల బోధన ఉపాధ్యాయులను ఏమ్మెల్యే అభినందించారు, గిరిజన సంక్షేమానికి మంచి పేరు ప్రఖ్యతలు తీసుకోని వచ్చారని ఆమె అన్నారు, నాణ్యమైన విధ్యా అందిస్తే గిరిజన అణిముత్యలుగా విధ్యార్థులను తీర్చిదిద్దా వచ్చాని నిరుపించారని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డిటిడివో రామదేవి,జిసిడివో శకుంతల, ప్రదానోపాధ్యాయురాలు ఆత్రం పార్వతి మున్సిపల్ వైస్ చైర్మన్,ఏండి ఆహ్మద్ ఇతర నాయకులు, విధ్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

# ఆగ్నికి బుగ్గిపాలు ఐన పంటను పరిశీలించి, రైతును ఓదర్చిన పానపటార్ గ్రామపంచాయితీ సర్పంచ్ ఆత్రం తులసి.



జనం న్యూస్ 30ఎప్రిల్. కొమురం భీమ్ జిల్లా. జిల్లా స్టాఫ్ఫర్. కె ఏలియా. జైనూర్ :మండలంలోని మార్కగూడ గ్రామానికి చెందిన కినక మాన్కు రబీ పంటలో భాగంగా గోదమ పంటను వేశాడు,ప్రమాదశాత్తు,బయటనుండి మంటలు తన చేనులో ఉన్నా గోదుమ పంటకు మంటలు వ్యాపించడంతో.... చేతికి వచ్చిన పంట మొత్తం కాలిపోయింది, కాలిపోయిన పంటను చూసిన రైతు కన్నీటీ పర్యంతమవుతున్నాడు, ప్రభుత్వం, ఆధికారులు తనను ఆదుకోని నష్టపరిహారం అందించాలని ఆయన వేడుకుంటున్నాడు, పంట మొత్తం కాలిపోవడం తీవ్రమనోవేధనకు గురుఅవుతున్నాడు. ఇట్టి విషయం తెలుసుకున్నా పానపటార్ గ్రామపంచాయితీ సర్పంచ్ గురువారం రైతుతో కలిసి పంటచేనుకు వెల్లి జరిగిన సంఘటన గురించి పూర్తి వివరాలను తెలుసుకోని అధైర్యపడవద్దని, బరోసా కల్పించారు, జిల్లా కలేక్టర్ స్థానిక ఏమ్మెల్యే కోవ లక్ష్మి దృష్టికి ఇట్టి విషయాని తీసుకోని పోయి న్యాయం జరిగే విధంగా కృషిచేస్తానని ఆమె హమీ ఇచ్చారు,రాష్ట్ర ఫ్రభుత్వం పంట నష్టపోయిన పేద రైతును తక్షణమే ఆదుకోవాలని ప్రభుత్వని ఆమె డిమాండ్ చేశారు.




# జర్నలిస్ట్ లకు రక్షణ కల్పించే చట్టం తేవాలి : ఎన్.హెచ్.ఆర్.ఎ.సి.సి.సి

**★నేషనల్ హ్యూమన్ రైట్స్ యాంటీ క్రైమ్ కంట్రోల్ కౌన్సిల్ జిల్లా చైర్మన్ నడపాల సోమరాజు డిమాండ్**



జనం న్యూస్/మే 1/పోలవరం నియోజకవర్గం /రిపోర్టర్ : సోమరాజు నడపాల జర్నలిస్ట్ లకు రక్షణ కల్పించే చట్టం తేవాలని, జర్నలిస్ట్ లపై దాడులు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ యాంటీ క్రైమ్ కంట్రోల్ కౌన్సిల్ జిల్లా చైర్మన్ నడపాల సోమరాజు కోరారు. ఈ విషయంపై స్థానిక మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నిన్న చిత్తూరు జిల్లా,ఎ.కోట ఆంధ్రజ్యోతి విలేఖరి మాఫియా చేతుల్లో దారుణ హత్య, అంతకు ముందు అనంతపురంలో గంజాయి మాఫియా చేతుల్లో పెంచలయ్య దారుణ హత్య, నేడు సాలూరులో మరో జర్నలిస్ట్ పై దాడి చేసి గాయపరచడం ఇవన్నీ చూస్తుంటే జర్నలిస్ట్ ల రక్షణ కోసం సరైన చట్టం లేకపోవడం వల్లనే మాఫియాలు రెచ్చిపోయి సామాజిక కార్యకర్తలు,జర్నలిస్ట్ లను హత్య చేస్తున్నారని అన్నారు.ఇలాంటి ఘటనలు జరిగిన రోజు ప్రభుత్వ పెద్దలు,ఉన్నతధికారులు హడావిడి చేయడం, వదిలేయటం జరగడంతో ఒకటి తర్వాత ఒకటి జర్నలిస్ట్ లపై దాడులు జరిగినా, ఇదంతా మాములేనని మాఫియాలు రెచ్చిపోయి హత్యలు, దాడులకు తెగబడుతున్నారు, హత్యకు గురైన జర్నలిస్ట్ లకు కుటుంబం, పిల్లలు ఉంటారని, వారి బాగోగులు నాశనం అవుతాయని ప్రభుత్వం మరియు ఉన్నతధికారులు గమనించ గలరని హితవుపలికారు.ఒక ధైర్యవంతమైన జర్నలిస్టును మాఫియా వ్యక్తి రౌడీషీటర్ తమీమ్,అతని అనుచరులు క్రూరంగా హత్య చేసిన ఈ ఘటన రాష్ట్రంలో పెరుగుతున్న నేర రాజకీయాలకి,అధికార యంత్రాంగం వైఫల్యానికి స్పష్టమైన నిదర్శనమన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన పత్రికారంగంపై దాడి జరగడం అంటే, ప్రజల గళాన్ని మూయించే కుట్రని,మాఫియా శక్తులు ఈ స్థాయిలో దుస్సాహసం చేయడానికి కారణం పాలకుల నిర్లక్ష్యం, నేరస్తులకు లభిస్తున్న రాజకీయ ఆశ్రయం అని అన్నారు.ఈ ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి,నిందితులను అరెస్ట్ చేసి,ఫస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరిపి కఠిన శిక్ష విధించాలిని,అలాగే ఈ కేసులో ఉన్న రాజకీయ సంబంధాలపై స్వతంత్ర న్యాయ విచారణ (జుడీషియల్ ఇన్క్వైరీ) జరపాలని కోరారు.జర్నలిస్టుల భద్రతను నిర్లక్ష్యం చేయడం అనేది ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడమేనని,ఈ ఘటనపై మేము మౌనంగా ఉండమని, బాధ్యులపై కఠనచర్యలు తీసుకునే వరకు ప్రజలతో కలిసి నిరసనలు కొనసాగిస్తామని అన్నారు.మృతుడి కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ,వారికి న్యాయం జరిగే వరకు నేషనల్ హ్యూమన్ రైట్స్ యాంటీ క్రైమ్ కంట్రోల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగుతూనే ఉంటాయని అన్నారు.

# జీడిపిక్కలకు మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.

**★ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జిరెడ్డికి వినతి పత్రం అందజేసిన ఏపీ ఆదివాసీ జేఏసీ జేఏసీ రాష్ట్ర నాయకులు**
**★అనుమతులు లేకుండా కొనుగోలు చేస్తున్న దళారులపై కేసులు నమోదు చేయాలి**



జనం న్యూస్/మే 1/పోలవరం నియోజకవర్గం /రిపోర్టర్ : సోమరాజు నడపాల పోలవరం జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,రంపచోడవరం జిల్లా కేంద్రమైన ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ క్యాంప్ కార్యాలయం నందు సోళ్ళ బొజ్జి రెడ్డి కి ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ ప్రజలు వేసవికాలంలో జీడి పిక్కలు,మామిడి కాయలు సేకరించడంలో ఎక్కువగా నిమగ్నం అవుతున్నా రన్నారు. అయితే దళారులు ఆదివాసుల నుండి అతి తక్కువ ధరలకు జీడీపిక్కలు, మామిడికాయలు కొనుగోలు చేసి దగా మోసం చేస్తున్నారన్నారు. కావున ప్రభుత్వమే జీడి పిక్కలకు మరియు మామిడి కాయలకు గిట్టుబాటు ధరలు ప్రకటించి ప్రభుత్వమే జిసిసిల ద్వారా లేదా రైతు సేవ కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి ఆదివాసీ పేద ప్రజలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఎటువంటి లైసెన్స్ లేకుండా జీడిపిక్కలు, మామిడికాయలు కొనుగోలు చేసే దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అలాగే ప్రతి మండల కేంద్రంలో జిడిపిక్కల ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేసి ఆదివాసీ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ విషయంపై ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డి స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్, రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర, యలగాడ నాగేశ్వరరావు, సరస్వతి, కోసూరి రాజారెడ్డి, అందాల లింగారెడ్డి మొదలైన వారు పాల్గొన్నారు.

# పాడేరు జాయింట్ కలెక్టర్ ని కలిసి జిల్లావ్యాప్తంగా వైసీపీ నేతలు భారీగా పాల్గొని సమర్పించారు

**★ఉపాధి హామీ కూలీలకు ఫేషియల్ అటెండెన్స్ రద్దు చేయాలి ★పాత విధానం కొనసాగించాలని**






జనం న్యూస్ మే 1 ( కొయ్యూరు రిపోర్టర్ కృష్ణ ) ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కూలీలకు అమలు చేస్తున్న ఫేషియల్ అటెండెన్స్ విధానాన్ని తక్షణమే రద్దు చేసి, పాత విధానాన్ని కొనసాగించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారంరోజు జాయింట్ కలెక్టర్ ని కలిసి జిల్లా వ్యాప్తంగా ఉన్న వైఎస్ఆర్సీపీ నేతలు భారీగా పాల్గొని వినతిపత్రాన్ని సమర్పించారు. నాయకులు పేర్కొన్న విషయాలు: ఫేషియల్ అటెండెన్స్ వల్ల గ్రామీణ కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు
సాంకేతిక సమస్యల కారణంగా హాజరు నమోదు కాకపోవడం వల్ల వేతనాలు ఆలస్యమవుతున్నాయి
పేద కూలీల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం పడుతోంది ప్రధాన డిమాండ్: వెంటనే ఫేషియల్ అటెండెన్స్ విధానాన్ని రద్దు చేసి, పాత హాజరు విధానాన్ని పునరుద్ధరించాలి పాల్గొన్న ముఖ్య నాయకులు బి. లక్ష్మణ్ – రాష్ట్ర పంచాయతీ రాజ్ వింగ్ కార్యదర్శి *కమ్మిడి అశోక్ – ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షులు పాంగి అనిల్ – వైసీపీ అధ్యక్షులు, హుకుంపేట మండలం స్వాబి రామూర్తి – వైసీపీ అధ్యక్షులు, అరకువాలీ మండలం పాంగి పరశురామ్ – వైసీపీ అధ్యక్షులు, దుంబ్రిగుడ మండలంపాంగి నాగేశ్వరావు – ఎస్టీ సెల్ అధ్యక్షులు, అరకువాలీ మండలం *కొర్ర అర్జున్ రావు – సుంకర మెట్ట పంచాయతీ అధ్యక్షులు కమ్మిడి విజయదశమి – యువజన విభాగం అధ్యక్షులు, దుంబ్రిగుడ మండలం గ్రామీణ కూలీల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన



# ఇంటి స్థల వివాదంలో దాడి చేశారని_ _ _ ఇద్దరు గోరంట్ల వాసులకు జైలు శిక్ష.



జనంన్యూస్ ఏప్రిల్ 30 (గోరంట్ల మండలప్రతినిధి ఫక్రోద్దీన్) ఒక ఇంటి స్థలం విషయంలో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన కేసులో పెనుగొండ కోర్టు విచారణ అనంతరం తీర్పునిస్తూ గోరంట్ల కు చెందిన ఇద్దరికీ మూడు నెలల జైలు శిక్ష, రూ, 10 వేల జరిమానా విధించినట్లు గోరంట్ల సీఐ శేఖర్ తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. గోరంట్ల పోలీస్ స్టేషన్లో 2016 జనవరిలో దాడి కేసు లో గోరంట్ల పట్టణంలోని 4 వద్దకు చెందిన ముద్దాయి అయిన చంద్ర శేఖర్ రెడ్డి, వై రామకృష్ణారెడ్డి లపై అప్పటి ఎస్ ఐ వెంకటేశ్వర్లు క్రైమ్ నెంబర్ 15/2016.u/s 324,326 ఆర్/ డబ్ల్యూ 34, క్రైమ్ నెంబర్ .61/2016 గా కేసు నమోదు చేసి తదనంతరం పెనుగొండ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ అఫ్ ఫ్రిస్ట్ క్లాస్ కోర్ట్ లో విచారణ జరిగినట్లు తెలిపారు.ముద్దాయిలు జనవరి 31న 2016 న మధ్యాహ్నం 3 గంటల సమయం లో ముకుంద ఫిర్యాదు మేరకు పై ముద్దాయిలు ఇంటి స్థలం విషయంలో ఫిర్యాదు దారుడు పై దాడి చేసి రక్త గాయాలు కలగజేసినాడని గోరంట్ల పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా ఫిర్యాదు పై గోరంట్ల పోలీసు స్టేషన్ అప్పటి ఎస్సై వెంకటేశ్వర్లు , కేసు నమోదు చేసి, మరియు విచారణ చేసి దర్యాప్తు అనంతరం,గౌరవ జే ఎఫ్ సి ఎం కోర్ట్ పెనుకొండ కోర్ట్, నందు ఛార్జ్ షీట్ దాఖలు చేసినారు.ఈ కేసు లో జడ్జి బొజ్జప్ప సాక్షులను విచారించగా, నేరం రుజువు అయినందున గురువారం కేసులోని 02 ముద్దాయిలకు ఒక్కొక్కరికి రూ,10 వేలు జరిమాన మరియు 3 నెలలు జైలు శిక్ష అని తీర్పు చెప్పినారు.ఈ కేసు ను ఏపీపీ శ్యామల ప్రాసిక్యూషన్ తరపున వాదించి ముద్దాయిలకు శిక్షపడేలా కృషి చేసినారు కోర్టు కానిస్టేబుల్ హుస్సేన్ లు సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పరచి, నిందితునికి శిక్ష పడేందుకు తమ వంతు కృషి చేసినట్లు సీఐ శేఖర్ తెలిపారు.

# బిజినపల్లి మండలంలో మెరిసిన అలకనంద: 580 మార్కులతో ఘన సన్మానం

★సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ దేవరకొండ రామచందర్



జనం న్యూస్ మే 01 ప్రతినిధి ఎండీ జహంగీర్ నాగర్ కర్నూల్ జిలా బిజినపల్లి, మండలంలో ఎస్ఎస్సీ పరీక్షల్లో పాలెం శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నుండి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 600 మార్కులకు గాను 580 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానం దక్కించుకున్న దళిత బాలిక బోనాసి అలక నందను బిజినపల్లి అంబేద్కర్ మండల సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు అలకనందకు శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలనే పట్టుదలతో సాధించిన ఈ విజయం అందరికీ ఆదర్శమని కొనియాడారు. గ్రామానికి, మండలానికి గర్వకారణంగా నిలిచిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ రామచందర్ (మాజీ సర్పంచ్, గుడ్లనర్వ) మాట్లాడుతూ, అలకనంద వంటి విద్యార్థులు మరింత ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు.
ఈ కార్యక్రమంలో బోనాసి పెద్ద కురుమయ్య, ఫర్టిలైజర్ రామకృష్ణ, బోనాసి బాలకృష్ణ తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.





